ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 17-06- 2026 సంపుటి: 17, సంచిక: 74, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



సన్నవడ్ల రైతులకు సర్కార్

# గుడ్ న్యూస్

## విత్తనాల నుంచి కొనుగోళ్ల దాకా
## సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ

**రైతు వేదికల్లో విత్తనాలు, ఎరువుల పంపిణీ**
**ఎరువులపైన కేంద్రం పైన ఎప్పటికప్పుడు ఒత్తిడి**
**ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల టీం**
**వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాకలం) :
రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.
ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి బోధి పెవిలియన్ లో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఒ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలను సమీక్ష సమావేశంలో చర్చించారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్, ప్లానింగ్ విభాగం కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. విత్తనాల పంపిణీ మొదలు పంట వేసినప్పటి నుంచే అన్ని గ్రామాల్లో రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, పంట ఉత్పత్తుల అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు ఈ ప్రక్రియకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటుంది. ఏ రైతు ఏ పంట వేశాడు.. ఏ గ్రామంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో

తరువాయి 2వ పేజీలో...

నేను వద్దంటే ఎక్కడా

# ప్రాజెక్టులు ఆగవు..!

## సీఎం రేవంత్‌కు కిషన్‌రెడ్డి కౌంటర్

**తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిపై మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదు**
**తెలంగాణ అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేసాం.. ఇప్పుడూ పనిచేస్తాం**
**రేవంత్ రెడ్డికి జవాబుదారీ కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ**

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాకలం) :
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై నిర్వహించిన ప్రెస్ మీట్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. మెట్రోను కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మెట్రోపై రేవంత్, కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి మంగళవారం నాడు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్ర ప్రభుత్వం రూ. 1,250 కోట్లు ఇచ్చిందని చెప్పారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రోల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సాంకేతిక, ఆర్థిక విషయాలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే సాకారమవుతాయని తెలిపారు. తెలంగాణ కావున, కిషన్ రెడ్డి వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని కౌంటర్ ఇచ్చారు. అనాలోచితంగా, దుందుడుకుగా సీఎం మాట్లాడటం సమంజసం కాదని సూచించారు. తెలంగాణ అభివృద్ధి పట్ల తనకు చిత్తశుద్ధి ఉందని



వెల్లడించారు. మోదీకి, తనకు, కేంద్రానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదని హితవు పలికారు. తాము రేవంత్ రెడ్డికి జవాబుదారీ కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

# కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీ సమస్యలపై సానుకులంగా ఉన్నారు**
**కాంట్రాక్టర్ల అత్మహత్యలు బీఆర్ఎస్ ప్రభుత్వ పాపమే..**
**గత ప్రభుత్వం పెట్టి పోయిన పెండింగ్ బిల్లులు మా ప్రభుత్వం చెల్లించింది**
**మీ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది**
**కేవలం ఆర్ అండ్ బి శాఖలోనే గత ప్రభుత్వం రూ.4,000 కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు పెట్టిపోయారు**
**కాంట్రాక్టర్లు 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విరమించుకొని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించాలని కోరుతున్నాను**
**: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాకలం) :
రాష్ట్రంలో కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గత ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలను దశలవారీగా చెల్లిస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు... బిల్డర్స్, కాంట్రాక్టర్ లతో మంత్రుల నివాస సముదాయంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. వారి సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ



సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలో ఆర్ అండ్ బి శాఖలోనే గత ప్రభుత్వం నుంచి దాదాపు రూ. 4,000 కోట్ల పెండింగ్ బకాయిలు ఉన్నాయని, యాదాద్రి దేవస్థానం నిర్మాణ పనులు చేపట్టిన సంస్థలకు సైతం ఇప్పటికీ రూ. 350 కోట్ల మేర బకాయిలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థిక ఒత్తిడులను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెండింగ్ బకాయిల చెల్లింపులకు

తరువాయి 2వ పేజీలో...



రైతులకు పారదర్శకంగా

# ఎరువుల పంపిణీ

## ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో అండగా నిలుస్తాం

**రైతులు క్యూలలో నిలబడే అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే యూరియా బుక్ చేసుకునే వ్యవస్థను తీసుకొచ్చాం**

**రైతుల సూచనలకు అనుగుణంగా ఫెర్టిలైజర్ యాప్‌లో నిరంతరం మార్పులు చేస్తున్నాం**
**రాష్ట్రంలో ప్రస్తుతం 90.22 లక్షల యూరియా బస్తాల నిల్వలు అందుబాటులో ఉన్నాయి**
**ఫెర్టిలైజర్ యాప్ ద్వారా 4.06 లక్షల మంది రైతులు 13.22 లక్షల యూరియా బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 84.6 శాతం ఇప్పటికే రైతులకు పంపిణీ అయ్యాయి**
**స్మార్ట్‌ఫోన్ లేని రైతుల కోసం టోల్-ఫ్రీ నంబర్ ద్వారా యూరియా బుకింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాము : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

హైదరాబాద్, జూన్ 16 (ప్రజాకలం) :
రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సహా అన్ని ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ, టోల్-ఫ్రీ సేవలు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు యూరియా పంపిణీని సులభతరం చేయడానికే ఫెర్టిలైజర్ యాప్‌ను ప్రవేశపెట్టామని తెలిపారు. రైతుల సూచనలకు అనుగుణంగా యాప్‌లో పలు మార్పులు, మెరుగుదలలు చేపట్టామని చెప్పారు. పారదర్శకత, వేగవంతమైన సేవలు, విశ్వసనీయత, సులభతరం చేయడమే ఈ యాప్ ప్రధాన లక్ష్యమన్నారు. యూరియా యాప్‌ను వినియోగిస్తున్న కామారెడ్డి జిల్లాకు చెందిన రైతు తిరుమల గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రైతు వడ్డే ఉమేష్, మంచిర్యాల జిల్లాకు చెందిన రైతులు శ్రీనివాస్, తిప్పని కుమార్, నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతు మరియదాస్ తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకున్నారు. గతంలో యూరియా కోసం ఇబ్బందులు ఎదురయ్యేవని, ప్రస్తుతం యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకుని అవసరమైన సమయంలో యూరియాను పొందుతున్నామని తెలిపారు. ఎరువుల లభ్యత, పంపిణీ, పర్యవేక్షణ మరింత సులభతరమైందని పేర్కొన్నారు.
ప్రత్యేక అతిథిగా పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు ఎల్లారెడ్డి నియోజకవర్గం శ్రీ కె.మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, రైతుల సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రామీణ రైతులకు మరింత చేరువయ్యేలా యాప్‌లో కొన్ని సాంకేతిక మార్పులు చేయాలని సూచించారు.
మంత్రి మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొంటూ, రిటైల్ దుకాణాల్లో 22.67 లక్షల బస్తాలు, సహకార సంఘాల వద్ద 5.56 లక్షల బస్తాలు, మార్క్‌ఫెడ్ వద్ద 59.56 లక్షల బస్తాలు, గోడౌన్లలో 3.56 లక్షల బస్తాలు కలిపి మొత్తం 90.22 లక్షల యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 4.06 లక్షల మంది రైతులు ఫెర్టిలైజర్ యాప్ ద్వారా

తరువాయి 2వ పేజీలో...

20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల

## నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే..

**నిరుద్యోగులను అణగదొక్కడమే ఇందిరమ్మ ప్రజా పాలననా..?**
**– లాఠీఛార్జ్ పై కేటీఆర్**



హైదరాబాద్, జూన్ 16 (ప్రజాకలం) :
దిల్‌సుఖ్‌నగర్ లో తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ఉద్యోగాల భర్తీ కోసం శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగ యువతపై, పోలీస్ అభ్యర్థులపై ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి లాఠీఛార్జ్ చేయించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న అభ్యర్థులను వీధుల వెంట వెంటాడి వేటాడటం, అక్రమంగా

తరువాయి 2వ పేజీలో...

# బీజేపీ తొత్తుగా కేంద్ర ఎన్నికల సంఘం

## పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

సంగారెడ్డి, జూన్ 16 (ప్రజాకలం) :
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని మహేశ్ కుమార్ గౌడ్



వ్యంగ్యంగా అన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీపరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. ఆ కారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# సన్నవడ్ల రైతులకు సర్కార్ గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి...

ఉన్నాయనే వివరాలు కచ్చితంగా క్షేత్ర స్థాయి పరిశీలనతో నమోదు చేయాలని చెప్పారు.కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలను అనుసరించి రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.

సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని చెప్పారు. రైతు వేదికల్లోనే సన్న వడ్ల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి డేటా సేకరించాలని, ధాన్యం దిగుబడిపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.

రైతు వేదికలను ఇకపై రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాల్లో వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగించాలని ఆదేశించారు.

వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయనం చేయాలని, రైతులకు ఉపయోగంగా ఉంటే మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.

ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారా బుక్ చేసే విధానం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని చెప్పారు.

ఖరీఫ్ సీజన్ కు అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడు కేంద్రానికి లేఖలు రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ముఖ్యమంత్రి సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎరువుల పరిస్థితిపై అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, వాస్తవ పరిస్థితిని వివరించాలని సూచించారు. అవసరమైతే మంత్రులు, ఎంపీల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని చెప్పారు.

మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వ్యాపారులకు తలొగ్గకుండా ఈ సారి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిన కారణంగా మొక్క జొన్న కొనుగోళ్లతో వచ్చే నష్టం తగ్గించగలిగామని సీఎం వివరించారు. గతంలో రూ. 13 వేలకు టన్ను అమ్మిన పరిస్థితి ఉందని.. ఈసారి దాదాపు రూ. 21 వేలకు పైగా టెండర్ రేట్ వచ్చిందని చెప్పారు. ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేసి లాభలదిశలో నడిపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ డైరీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సకాలంలో పాల రైతులకు చెల్లింపులు జరపాలని సూచించారు.

## నేను వద్దంటే ఎక్కడా

# ప్రాజెక్టులు ఆగవు..!

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేసాం.. ఇప్పుడూ పనిచేస్తామని సూచించారు. తెలంగాణకు ఇచ్చి హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణ బిడ్డగా, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశానని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఢిల్లీకు వచ్చి రెండు సార్లు ధర్నా చేశామని తెలిపారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్ లో అమరణ దీక్ష విరమించానని పేర్కొన్నారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల తమకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదని హెచ్చరించారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్ రెడ్డికి లేఖలు రాశానని చెప్పారు. రేవంత్ రెడ్డి కోరితే రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టలేదన్న కిషన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టిందని వెల్లడించారు. ఎంఎంటీఎస్ ఫేజ్–2 కోసం కేసీఆర్ సహకరించలేదని ఆరోపించారు. కేసీఆర్ సహకరించకపోయినా ప్రధాని చేతుల మీదుగా ఫేజ్–2 ప్రారంభించామని తెలిపారు. తెలంగాణకు రాదనుకున్న రైల్వే ఫ్యాక్టరీని సాధించామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఏ పార్టీల ప్రభుత్వాలు ఉన్నా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. మోదీ ఇస్తుంటే కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారనడం దిగజారుడు రాజకీయాలేనని కొట్టిపారేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఉన్నన్ని రోజులూ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. 50 ఏళ్లు వడ్డీ లేకుండా ఇటీవల సాస్కీ రుణాలను కేంద్రం ఇచ్చిందని తెలిపారు.మూసీ పునరుజ్జీవం కోసం ఏడీబీ రుణానికి కేంద్రం ఎన్ వోసీ ఇచ్చిందన్నారు. ఎన్ సీడీసీ ద్వారా పదేళ్లుగా తెలంగాణకు రూ. లక్ష కోట్లు మంజూరు అయ్యాయని లెక్క చెప్పారు. ధాన్యం కొనుగోళ్లకు రూ. 37 వేల కోట్లను ఎన్ సీడీసీ ద్వారా మంజూరు చేశామని తెలిపారు. ఇప్పటివరకు రూ. 34 వేల కోట్లు ఎన్ సీడీసీ తెలంగాణకు అందిందని వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందని వెల్లడించారు. ప్రాజెక్టులు ఆపే సంస్కృతి బీజేపీకి లేదు.. అది కాంగ్రెస్ కే ఉండొచ్చన్నారు. డొంకదారిన ప్రాజెక్టులు అడ్డుకోవాల్సిన కర్మ తమకు లేదని తెలిపారు.రేవంత్ రెడ్డి కోసమో, మరెవరి కోసమో ప్రాజె క్టులు అడ్డుకోమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ప్రాజెక్టులకు సహకరిస్తామన్నారు.ఐఆర్ఎఫ్ సీతో ఒప్పందం మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 13 వేల కోట్లు తీసుకునేందుకు కేంద్రం సహకరించిందన్నారు. రుణ ఒప్పందం విషయమై అధికారులతో ఫోన్ లో మాట్లాడినట్లు చెప్పారు. రుణం విషయమై రాష్ట్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్ సీ మధ్య ఒప్పందం జరిగిందన్నారు. మెట్రో ఫేజ్ 2 మరింత వేగవం తానికి తాను సీఎంకు లేఖలు రాశానని చెప్పారు.

# రైతులకు పారదర్శకంగా ఎరువుల పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

యూరియా బుక్ చేసుకున్నారని తెలిపారు. మొత్తం 13.22 లక్షల యూరియా బస్తాలు బుక్ చేయబడగా, వాటిలో 11.18 లక్షల బస్తాలు ఇప్పటికే కొనుగోలు అయ్యాయని చెప్పారు. బుక్ చేసిన యూరియాలో 84.6 శాతం రైతులకు విజయవంతంగా అందజేయబడిందని వివరించారు.జిల్లాల వారీగా యూరియా కొనుగోళ్లలో నిజామాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 1,39,121 బస్తాలు, కామారెడ్డి జిల్లాలో 71,742 బస్తాలు, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 50,638 బస్తాలు, సంగారెడ్డి జిల్లాలో 34,482 బస్తాలు, ఆదిలాబాద్ జిల్లాలో 33,485 బస్తాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. డిజిటల్ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతాంగం ఆదర్శంగా నిలిచిందని అభినందించారు. జిల్లాలో సుమారు 3 లక్షల మంది రైతులు ఉండగా, ఇప్పటికే లక్షన్నర మంది రైతులు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని పొందారని పేర్కొన్నారు. స్మార్ట్‌ఫోన్లు లేని, చదువుకోని లేదా యాప్ వినియోగంపై అవగాహన లేని రైతుల కోసం ప్రభుత్వం టోల్–ఫ్రీ నంబర్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవ అందుబాటులో ఉంటుందని చెప్పారు. రైతులు టోల్–ఫ్రీ నంబర్‌కు కాల్ చేస్తే వారి తరఫున యూరియా బుకింగ్ ప్రక్రియను సిబ్బంది పూర్తి చేస్తారని వివరించారు. రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతు భరోసా లబ్ధిదారులకు సమాచారం చేరేలా అన్ని రైతు వేదికలలో టోల్–ఫ్రీ నంబర్‌ను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

యూరియా అక్రమ రవాణా, బ్లాక్ మార్కెటింగ్, పరిశ్రమలకు మళ్లింపు వంటి దుర్వినియోగాలను అరికట్టడానికే ఈ డిజిటల్ విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. భూమి లేని వ్యక్తులు యూరియా కొనుగోలు చేయకుండా, నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల కారణంగా విదేశాల నుంచి సముద్ర మార్గంలో వచ్చే యూరియా సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రాష్ట్రానికి అవసరమైన కోటాను సాధిస్తున్నామని తెలిపారు. రైల్వే వ్యాగన్లు, లారీల ద్వారా జిల్లాలకు యూరియాను సకాలంలో తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

రైతులు ఎరువుల కోసం గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకుని అవసరమైన సమయంలో పొందే అవకాశం కల్పించడమే ఈ యాప్ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ అమలు చేస్తున్న ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా అమలు చేసే దిశగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

పెద్ద రైతులు ఒకేసారి అధిక మొత్తంలో యూరియా కోరుతూ ఆందోళన చెందవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. చిన్న, సన్నకారు రైతులతో పాటు అందరికీ సమానంగా యూరియా అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అవసరాన్ని బట్టి విడతల వారీగా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే అధిక మోతాదులో యూరియా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాతావరణ పరిస్థితులపై కూడా రైతులను అప్రమత్తం చేశారు. వాతావరణ కేంద్రాల నివేదికల ప్రకారం ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. జూన్, జూలై నెలల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే ప్రత్యామ్నాయ పంటల సాగుపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకుని ముందుకు సాగాలని రైతులకు సూచించారు.

అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును తగ్గించి, లాభసాటి పంట అయిన ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని మంత్రి పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సకాలంలో అందించడం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వ్యవసాయశాక సంచాలకులు గోపి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి...

ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గత 30 నెలల్లో (కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్ అండ్ బి) కాంట్రాక్టర్లకు రూ. 3,000 కోట్లకు పైగా బిల్లులు విడుదల చేశామని, ఇంకా సుమారు రూ. 2,500 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన మొత్తం బకాయిలు ఒక దశలో రూ. 8,000 కోట్లకు చేరాయని గుర్తుచేశారు.

గత బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా నాగర్ కర్నూల్‌కు చెందిన శ్రీనివాస్ రెడ్డి సహా ఆరుగురు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు తీవ్రంగా కలచివేశాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయంలోనే కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు జరిగాయని వాళ్ల "తమ వాళ్లనే అనుకున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. అవసరం లేని ప్రాజెక్టులపై లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కానీ రైతాంగానికి, ప్రజలకు అత్యంత అవసరమైన బ్రాహ్మణ వెల్లంల , ఎస్ఎల్‌బీసీ సొరంగం, పాలమూరు–రంగారెడ్డి వంటి కీలక ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. అందుకే ఆ మూడు జిల్లాల్లో ఉన్న 30 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 3 స్థానాలకే పరిమితమయ్యారని" మంత్రి విమర్శించారు..

ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు.చిన్న కాంట్రాక్టర్లు, ఎల్ఈడీ లైట్ల పనులు చేసిన సంస్థలు, రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఇప్పటికే రూ. 140 కోట్ల మేర చెల్లింపులు జరిపామని వెల్లడించారు.ఈ నెల 18న ప్రతిపాదించిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విరమించు కోవాలని తెలంగాణ బిల్డర్స్, కాంట్రాక్టర్స్ కోరినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లు, వంతెనలు, అత్యవసర మరమ్మతుల పనులు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమయంలో సమ్మె లేదా ఆందోళనల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు.

3,4 రోజులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గారితో సమావేశం ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ల సమస్యలపై సమగ్ర చర్చ జరిపి, మూడు నెలల వ్యవధిలో పెండింగ్ బకాయిల పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో రోడ్ల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అపూర్వ స్థాయిలో చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. నల్గొండ జిల్లాలో వంద ఎకరాల్లో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించి రూ. 13,000 కోట్ల విలువైన హ్యామ్ రోడ్లు పనులకు త్వరలో శంకుస్థాపన జరగనుందని వెల్లడించారు. తెలంగాణ చరిత్రలోనే ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో రోడ్ల పనులకు శ్రీకారం చుట్టడం అరుదైన ఘట్టమన్నారు.

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిని రూ. 10,410 కోట్ల వ్యయంతో ఆరు లేన్లు, రెండు సర్వీస్ రోడ్లతో విస్తరించనున్నట్లు తెలిపారు. భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, త్వరలో టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. అమరావతి, మచిలీపట్నం దిశగా గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, నల్గొండ జిల్లాలో డ్రై పోర్ట్ ప్రతిపాదన, మంచిర్యాల–నాగపూర్ కనెక్టివిటీ వంటి పలు కీలక ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వ కృషితో ముందుకు సాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో ఇప్పటికే రూ. 20,000 కోట్ల విలువైన పనులకు టెండర్లు, ఒప్పందాలు పూర్తయ్యాయని, అనేక ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

దేశంలోనే ఉత్తమ రహదారులు ఉన్న రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంట్రాక్టర్లు సహకరిస్తే అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతమవుతాయని అన్నారు. "పదేళ్లలో జరిగిన నష్టాన్ని ఒక్కరోజులో సరిచేయడం సాధ్యం కాదు. అయినప్పటికీ ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పెండింగ్ బకాయిల పరిష్కారం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. కాంట్రాక్టర్లు 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విరమించుకుని ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. డీవీఎన్ రెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. ఆత్మహత్య లు చేసుకుంటున్న కాంట్రాక్టర్ల కుటుంబాలకు భరోసా ఇవ్వడం కోసమే మేము చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. ఇప్పటికే రెండు సార్లు డిప్యూటీ సీఎంను కలిస్తే, దశల వారిగా మాకు బిల్లులు చెల్లిస్తామన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారితో మా సమస్యలు చర్చించాం. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితో చర్చించి సమస్య పరిష్కరిస్తామని సానుకులంగా స్పందించారని డివిఎన్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ వేముల వీరేశం,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,పలువురు కాంట్రాక్టర్స్ ఉన్నారు.

# 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే..

మొదటి పేజీ తరువాయి...

అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, నిరంకుశత్వానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

విద్యార్థులను, నిరుద్యోగులను పోలీసులతో అణగదొక్కడమే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఇందిరమ్మ ప్రజా పాలననా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఉద్యోగుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేయాలని అనేక రోజులుగా పలు రకాల నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

**20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే.**

ఎన్నికల ముందు ఒకే ఏడాది రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 'మెగా నోటిఫికేషన్లు', 'జాబ్ క్యాలెండర్' అంటూ కోతలు కోసి, నిరుద్యోగ యువతను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నేడు నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 20 వేలకి పైగా పోలీస్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ, కేవలం 5 వేల పోస్టులతో చేతులు దులుపుకోవాలని చూడటం అన్యాయమన్నారు. సుదీర్ఘకాలంగా కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నట్టుగా వెంటనే 20,000 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేస్తూ మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దిల్‌సుఖ్‌నగర్‌లో హక్కుల కోసం పోరాడిన నిరుద్యోగ జేఏసీ నేతలను, విద్యార్థులను అక్రమంగా అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించడాన్ని కేటీఆర్ తప్పుపట్టారు. అరెస్టయిన ప్రతి ఒక్క నిరుద్యోగ బిడ్డను బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాఠీలతో నిరుద్యోగుల గొంతు నొక్కాలని చూస్తే ఈ ప్రభుత్వానికి కాలం దగ్గరపడినట్టేనని ఆయన హెచ్చరించారు. నిరుద్యోగుల ఆవేదనను, వారి న్యాయమైన డిమాండ్లను లాఠీలతో అణచివేయలేరని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండివైఖరి వీడి, 20 వేల కానిస్టేబుల్ పోస్టుల భర్తీ, వయోపరిమితి సడలింపు వంటి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే, నిరుద్యోగ, విద్యార్థి సమాజానికి అండగా బీఆర్ఎస్ ఉంటుందన్నారు.

**పేదలకు కేటీఆర్ భరోసా**

కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లు కూల్చే కుట్ర చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అంబేద్కర్ హట్స్ పరిధిలో 40 ఏళ్లుగా నివసిస్తున్న 650 కుటుంబాల గుడిసెలను బుల్డోజర్లతో కూల్చే యత్నం చేయడంతో బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిశాంక్ బుల్డోజర్‌కు అడ్డంగా వెళ్లి పేదల ఇండ్లు కూల్చకుండా అడ్డుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కట్టిస్తామని చెప్పి ఉన్న గుడిసెలు కూల్చివేస్తే ప్రజలు ఎక్కడికి వెళ్లాలని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ అక్కడి పేదలు, బస్తీ వాసులతో మాట్లాడుతూ.. బోయిన్‌పల్లిలో 8 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ 6 వేల మందికి ఇందిరమ్మ ఇండ్లు కడతామని చెప్పిండ్రు. ఇప్పుడు ఆ జాగను కూడా ప్రైవేట్ వాళ్లు వచ్చి తీసుకున్నరు. ప్రభుత్వ భూమి అక్కడ రేపటి రోజున 6 వేల ఇండ్లు కడతారంటే మనకు వస్తయి కావొచ్చని మీరు అనుకుంటరు. ఇప్పుడు ఆ జాగ కూడా లేదు. ప్రైవేట్ వాళ్లు వచ్చి 100 మంది గూండాలను పెట్టి అక్కడ హద్దులు పెట్టేసుకున్నరు. 10 రోజులైతే ఎమ్మెల్యే ఇప్పటిదాకా ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. మీ గుడిసెలు కూల్చేసిన తర్వాత ఆ ఇండ్లు ఒక్క సంవత్సరం కడ్తరా.. రెండేళ్లు కడతరా.. ఆయన మళ్లీ ప్రభుత్వంలోకి వస్తడా దేవుడెరుగు. అప్పుడు మీరెక్కడ బతుకతరో తెల్వదు. రేపు మీరు ఆఫీసుల చుట్టూ తిరిగితే చూస్తం.. చేస్తమని 15 రోజులు పోతది. మీ అందరికీ ఓటర్ ఐడీలున్నయ్ కదా.. మనమంతా కోర్టుకు పోదాం.. వచ్చే దారిలోనే కేటీఆర్‌తో మాట్లాడిన. మీకు రూపాయి ఖర్చు కాకుండా మేం చూసుకుంటమని మన్నె క్రిశాంక్ భరోసా ఇచ్చారు. ఇక్కడ అన్నిపార్టీలకు ఓట్లేసినోళ్లున్నరు. కానీ రాత్రికి రాత్రే వచ్చి మీరంతా ఖాళీ చేయండంటే యాడికి పోవాలి అందరూ అని మన్నెక్రిశాంక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మీ ఇండ్ల కోసం నేను న్యాయపోరాటం చేస్తానని పేదలు, బస్తీ వాసులకి హామీనిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై న్యాయపరంగా పోరాడి, తమకు అండగా ఉంటానని బాధితులకు కేటిఆర్ హామీనిచ్చినట్టు మన్నె క్రిశాంక్ తెలిపారు.

# బీజేపీ తొత్తుగా కేంద్ర ఎన్నికల సంఘం

మొదటి పేజీ తరువాయి...

నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు.

దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదని.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు.ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించి.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

**మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారు: టీపీసీసీ చీఫ్**

జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

**కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ కౌంటర్**

ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే మాత్రం నిధులు ఇవ్వరని కేంద్రంపై అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు.

# వార్డుల అభివృద్ధి కృషి

**- కల్వర్టు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి**

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 16 (ప్రజాకలం) :పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని16 వార్డ్ లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ మైలరపు లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో వరద దృష్ట్యా కల్వర్టు పనులను పూర్తి చేస్తామన్నారు.



కౌన్సిలర్ అరిసె వనజ – మురళి మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున మురికి నీరు రోడ్డుపై ప్రవహించకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా కల్వర్టు పనులు పూర్తిచేసి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వార్డులో ఏ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వీలైనంత త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కమీషనర్ శ్రీనివాస్ గౌడ్, మెట్ పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కౌన్సిలర్లు అరికెల రాకేష్ అనూశ,డి ఈ నాగేశ్వర్ రావు శానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ముజీబ్, మ్యాడం గోపి, వెలుగందుల తిరుపతి, రాకేశ్, అభిలాశ్, కుమార్, భాస్కర్ చారి, తిరుసుల్ల అర్జున్ దొంతుల శ్రీనివాస్,గుండ లవకుమార్, మ్యాకల ఆనంద్, వార్డ్ ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

**- గాంధీ హాసుపత్రిలో మృతుని కుటుంబానికి పరామార్శ**

**- ఆర్థిక సాహాయం అందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



ధర్మారం, జూన్ 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామం లో సోమవారం రోజున జరిగిన విద్యుత్ ప్రమాదం లో మరణించిన కట్ట అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నంది మేడారం గ్రామం లో విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా కట్ట అశోక్ అనే ప్రైవేట్ ఎలక్ట్రిషన్ విద్యుత్ షాక్ తో తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. గాయపడిన అశోక్ ను మొదట కరీంనగర్ హాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం అక్కడి నుండి హైదరాబాద్ లోని యశోద హాసుపత్రికి తరలించి చికిత్స అందించగ పరిస్థితి విషమించడం తో హైదరాబాద్ లోని గాంధీ హాసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అశోక్ సోమవారం రోజు రాత్రి మృతి చెందాడు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్ అశోక్ మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఉదయం గాంధీ హాసుపత్రి లో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృత దేహానికి నివాళులు అర్పించారు. తక్షణ సహాయం కింద 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి అడ్లూరి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఈ కష్ట సమయం లో కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని మంత్రి అన్నారు. ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. మంత్రి వెంట నంది మేడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్. ధర్మారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**- నిర్మాణంలో ఉన్న నూతన భవన పనుల పురోగతి పరిశీలన**



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూన్ 16 (ప్రజాకలం) ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రత పరిస్థితులు, సిబ్బంది హాజరు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వార్డులు, ఔషధ నిల్వ గదులను తనిఖీ చేసి రోగులకు అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహారావు, జిల్లా ఆసుపత్రి కో– ఆర్డినేటర్ రామకృష్ణ, ఆసుపత్రి సూపరిండెంట్ సాజిద్ అహ్మద్, ఎమ్మార్వో నీత, వైద్యులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**- మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి జూన్ 16 (ప్రజాకలం) మండల తహసిల్దార్ కార్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ,సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ లో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహారావు, తహసీల్దార్ నీత, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత

**- పాఠశాల బస్సు డ్రైవర్లకు పోలీసుల దిశానిర్దేశం**



సుల్తానాబాద్,జూన్ 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల రవాణాలో అత్యంత అప్రమత్తత అవసరమని,వారి భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సుల్తానాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు,ట్రాఫిక్ కానిస్టేబుళు సిరికొండ అనిల్,సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల బస్సులను తనిఖీ చేసి,డ్రైవర్లు మరియు యాజమాన్యాలకు అవగాహన కల్పించారు.విద్యార్థుల జీవితాలు వాహన చోదకుల బాధ్యతలోనే ఉన్నాయని,ప్రయాణంలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా ఆర్‌టిఓ జారీ చేసిన సరైన డ్రైవింగ్ లైసెన్సను కలిగి ఉండాలని,అలాగే ప్రతి బస్సుకు సంబంధించి ఆర్‌సి,ఫిట్‌నెస్ సర్టిఫికెట్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ పత్రాలను ఎప్పటికప్పుడు గడువులోపు పునరుద్ధరించుకోవాలని సూచించారు.డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని,రోడ్డుపై ఇతర వాహనదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.విద్యార్థులను ఎక్కించేటప్పుడు,దించేటప్పుడు డ్రైవర్లు అత్యంత జాగ్రత్త వహించాలని,వాహనం గమ్యస్థానానికి చేరే వరకు వారిని క్షేమంగా చూసుకోవాల్సిన బాధ్యత పూర్తిగా తమపైనే ఉందని గుర్తు చేశారు.నిబంధనలు పాటించని వాహనాలను,లైసెన్స్ లేని డ్రైవర్లను అనుమతించే పాఠశాల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగ

గొల్లపల్లి జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక దేవి ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.గౌడ కులస్తుల ఆరాధ్య దైవం అయిన శ్రీ రేణుక దేవి ఎల్లమ్మ కు మంగళవారం డప్పు చప్పుళ్ళ మధ్య మహిళలు బోనాలు తీసి ఆలయంకు వెళ్లి ఎల్లమ్మకు బియ్యం, బెల్లంతో కలియ వండిన బోనాన్ని సమర్పించి ఓడి బియ్యం పోసి , కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించు న్నారు. వర్షాలు సమృద్ధి గా కురియాలని పంటలు బాగా పండాలని ఆ తల్లిని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్, డైరెక్టర్లు శంకరయ్య గౌడ్, దేవేందర్ గౌడ్, రాజన్న గౌడ్ , నరేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జనార్ధన్ గౌడ్ , సంఘం నాయకులు అంజయ్య గౌడ్, మహేష్ గౌడ్, శంకరయ్య గౌడ్, నారాయణ గౌడ్, గంగరాజం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓదెల మల్లన్న ఆలయానికి మహర్దశ

**- రూ.15 కోట్లతో బృహత్తర మాస్టర్ ప్లాన్**



పెద్దపల్లి,జూన్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో ఒకటిగా, భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న పెద్దపల్లి జిల్లా,ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం రూపురేఖలు మారనున్నాయి. ఆలయ అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం,సుమారు రూ.15 కోట్ల వ్యయంతో బృహత్తర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది.ఈ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆలయ పునరుద్ధరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.10 కోట్లను మంజూరు చేసింది.దీనికి అదనంగా ఆలయ ప్రత్యేక నిధుల నుంచి మరో రూ.5 కోట్లు కేటాయించి, మొత్తం రూ.15 కోట్లతో ఆలయ ఆవరణలో అత్యాధునిక వసతులు కల్పించనున్నారు.ఈ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన రూపకల్పనపై హైదరాబాద్‌లోని బొగ్గులకుంటలో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది.ఇందులో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాల్గొని, దేవాదాయ శాఖ అధికారులు,ప్రధాన స్థపతి వల్లినయాగన్ వివరించిన మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించారు.ఆలయానికి వచ్చే భక్తులకు కనీస వసతులతో పాటు,ఆధ్యాత్మిక శోభను పెంచేలా ఈ ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు,ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులు,డైరెక్టర్లు మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.కాగా ఇటీవలే ఆలయ ఆవరణలో సిసి రోడ్లు,టాయిలెట్లు, విద్యుదీకరణ వంటి పనుల కోసం ఇప్పటికే నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.ఈ మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తే ఓదెల మల్లన్న క్షేత్రం మరింత అభివృద్ధి చెంది, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ అరవింద్



జగిత్యాల ప్రతినిధి జూన్ 16 (ప్రజాకలం) జగిత్యాల నియోజకవర్గంలోని రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో 23 లక్షల, 20 లక్షలు కేంద్రం ం 3 లక్షలు రాష్ట్రం నిధులతో చేపడుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానా ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల్ నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణి తో పాటు ధర్మాజీపేట్ సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేశ్, పిఏసీఎస్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, జిల్లా మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేందుకు క్రీడలు దోహదం

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..**



జగిత్యాల ప్రతినిధి జూన్ 16 (ప్రజాకలం) “ఖేలో ఇండియా” జగిత్యాల సెంటర్ నుండి అండర్ 15 స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 13, 14, 15 తేదీలలో హైదరాబాద్ లోని ఉప్పుగూడ రైల్వే స్టేషన్ లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఇందులో అండర్ 14 బాలుర 35 కేజీ విభాగంలో చింత గుణ తేజ్ కాంస్య పతకం, అండర్ 15 బాలురు బాలికల 40–43 కేజీల విభాగంలో కట్ట వాసవి రతజత పతాకం గెలుచుకున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ విజేతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని, క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతీ రోజు క్రీడల్లో సాధన చేస్తే శారీరక ధృఢత్వం తో పాటు మానసిక ఒత్తిడి తట్టుకునే శక్తి వస్తుందదని వారు అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా కోచ్ నల్ల నవీన్ ను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డివైఎస్ఓ కోరుకంటి రవికుమార్, జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష – కార్యదర్శులు పాదం మహేందర్, గువ్వ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తీట్ల అరుణ్ విజేతల తల్లిదండ్రులు గంగాధర్ చింత, కట్ట శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చేపల చెరువుల కూల్చివేత

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,జూన్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ చేపల చెరువులను అధికారులు కూల్చివేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కూల్చివేతల ద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 22 అక్రమ చేపల చెరువులను తొలగించడం జరిగింది. ఇందులో ముర్మూర్ గ్రామంలో 17,సోమన్‌పల్లి గ్రామంలో 2, పొట్యాల గ్రామంలో 2, ఎల్లంపల్లి గ్రామంలో 1 చొప్పున అక్రమ చెరువులను గుర్తించి తొలగించామని,ఈ చర్య ద్వారా గత 6 సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కూల్చివేత ప్రక్రియలో నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్,మత్స్య శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొన్నారని తెలిపారు.ప్రభుత్వ భూములను అనుమతి లేకుండా ఆక్రమిస్తే,నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



# అనురాగ్ యూనివర్సిటీలో ఎంబీఏ బీఎఫ్ఎస్ఐ కోర్సు ప్రారంభం..

## కేపీఎంజీ ఇండియాతో భాగస్వామ్యం

హైదరాబాద్ : గాయత్రి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రముఖ విద్యాసంస్థ అనురాగ్ యూనివర్సిటీ.. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ రంగంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును ప్రకటించింది. ఈ కోర్సులో భాగంగా ఎంపిక చేసిన కొన్ని ప్రత్యేక సబ్జెక్టులను బోధించడానికి, అలాగే విద్యార్థులకు ఇండస్ట్రీ నాలెడ్జ్ అందించడానికి ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కేపీఎంజీ సాంకేతిక సహాయాన్ని అందించనుంది.ఈ టూ–ఇయర్ ఫుల్–టైమ్ ప్రోగ్రామ్ పూర్తి డిజైన్, నిర్వహణ, విద్యార్థుల అసెస్‌మెంట్ (మూల్యాంకనం) బాధ్యతలను అనురాగ్ యూనివర్సిటీ చూసుకుంటుంది. హైదరాబాద్ క్యాంపస్‌లో 30 మంది విద్యార్థుల పరిమిత సీట్లతో ప్రారంభం కానున్న ఈ మొదటి బ్యాచ్ క్లాసులు 2026 ఆగస్టు నుండి మొదలవుతాయి.

ఈ కోర్సు కోసం అప్లికేషన్ల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. 2026 జులై మొదటి వారంలో దరఖాస్తుల గడువు ముగుస్తుంది.తరగతి గది అభ్యాసానికి, ఈ రంగంలోని వాస్తవ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఎంబీఏ బీఎఫ్ఎస్ఐకోర్సును రూపొందించారు. ఈ రంగం వాస్తవంగా ఎలా పనిచేస్తుందనే అంశాలను ప్రతిబింబించేలా కేపీఎంజీ ఇండియా ఈ పాఠ్యప్రణాళికను పాక్షికంగా సిద్ధం చేసింది.

ప్రజా కలం
బుధవారం, జూన్ 17, 2026

# టార్గెట్ టూ థర్డ్....

2024 ఎన్నికల తరువాత మోదీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. కానీ, గత రెండేళ్లుగా తన బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ చాలా చాలా ప్రయత్నాలు చేస్తున్నది. దీర్ఘకాలంగా తమతో ప్రయాణం చేస్తున్న కొన్ని పార్టీలు, పరిస్థితులను బట్టి మారే మరికొన్ని మిత్ర పక్షాలు, రాజకీయ అవసరాలు, అంశాలవారీగా మద్దతిచ్చే పక్షాలకు దగ్గరయ్యేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నది. లోక్‌సభలో ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లు ఉన్నాయి.ఎన్డీయే మిత్రపక్షాలను కలిపినా 293 సీట్లతో సాధారణ మెజారిటీ మాత్రమే ఉన్నది. మూడింట రెండొంతుల మెజారిటీ కావాలంటే 362 సీట్లు అవసరం. మూడింట రెండొంతుల మెజారిటీ లేకపోతే ఏమవుతుందో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి అనుభవంలోకి వచ్చింది. దీంతో వివిధ పార్టీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే 20 మంది టీఎంసీ ఎంపీలు లక్ష్యంగా ఆపరేషన్ లోటస్‌కు తెరదీసినట్టు తెలుస్తున్నది.వీరితో పాటు శిరోమణి అకాలీదళ్ కూడా బీజేపీతో జతకట్టే అవకాశం ఉంది. ఎందుకంటే, త్వరలో జరుగనున్న పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, ఈ రెండు పార్టీల సభ్యులను కలుపుకొని ఎన్డీయే బలం 318కి చేరుతుంది. ఇక తమిళనాడులో డీఎంకేను తోసిరాజని టీవీకేతో కాంగ్రెస్ జతకట్టింది. డీఎంకే గతంలోనూ ఎన్డీయేతో కలిసి పనిచేసింది.ఇటీవల ఇండీ కూటమి సమావేశానికి కూడా డీఎంకే డుమ్మా కొట్టింది. ఈ క్రమంలో డీఎంకేను బీజేపీ సంప్రదించవచ్చు. ఇక వైఎస్సార్సీపీ. టీడీపీతో ఆ పార్టీకి రాజకీయ శత్రుత్వం ఎట్లా ఉన్నప్ప టికీ, మొదటినుంచీ బీజేపీతో సత్సం బంధాలు కొనసాగుతూనే ఉన్నా యి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఇటీ వలి కాలంలో బీజేపీకి అనుకూ లంగానే మాట్లాడుతున్నది. ఎన్నిక ల్లో ఓటమి తరువాతి పరిణామాల క్రమంలో బీజేడీ నేత నవీన్ పట్నాయక్ మళ్లీ బీజేపీ వైపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా కీలకమైన బిల్లుల విషయంలో మాత్రం బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ వస్తున్నది. ఇప్పుడు కూడా అదే వైఖరి కొనసాగించవచ్చు.ఇక శరద్ పవార్‌కు బీజేపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. ప్రస్తుతానికి ఇండీ కూటమితో కలిసి ఉన్నప్పటికీ, కూతురు సుప్రియ రాజకీయ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. పవార్‌ను బీజేపీ సంప్రదిస్తే, ఆ పార్టీకి ఉన్న 8 మంది బలం ఎన్డీయేకు చేకూరుతుంది. కాకపోతే, టీఎంసీతో పాటు, ఎన్సీపీని విలీనం చేయాలని సోనియాగాంధీ ఇప్పటికే ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు ఆ పార్టీలు ఏ మేరకు అంగీకరిస్తాయనేది చూడాలి. శరద్ పవార్‌తో పాటు డీఎంకేను తనకు అనుకూలంగా మార్చుకోగలిగితే.. బయటి నుంచి కూడా ముఖ్య బిల్లుల విషయంలోనైనా మద్దతు ఇచ్చే పార్టీల బలాన్ని కలుపుకొంటే మోదీ ప్రభుత్వ బలం దాదాపు 355కి చేరుకుంటుంది. మూడింట రెండొంతుల మెజారిటీకి ఇంకా ఏడుగురు తక్కువవుతారు. ఇక రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ అంటే 163. బీజేపీ సొంత బలం 113, మిత్రపక్షాలను కలుపుకొంటే ఈ సంఖ్య 144కి చేరుతుంది. పది మంది టీఎంసీ సభ్యులను కలిపితే 154కి చేరుకుంటుంది. బీజేపీకి మద్దతుగా వైఎస్సార్సీపీ 7, బీజేడీ 5, ముగ్గురు ఇండిపెండెంట్లను కలిపితే 169 అవుతుంది. దీంతో రాజ్యసభలో ఎన్డీయేకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.ముఖ్యమైన బిల్లులను పాస్ చేయించు కోవ డానికి ఈ సంఖ్య చాలా కీలకమవు తుంది. ఉమ్మడి పౌరస్మృతి, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు, ఒకే దేశం, ఒకే ఓటు వంటి బిల్లులను ఆమోదించుకోవడానికి బీజేపీకి ఇప్పుడు నంబర్ అవసరమవుతుంది. ము ఖ్యంగా లోక్‌సభలో మెజారిటీ కోసం బీజేపీ పెద్దలు చాలా జాగ్రత్తగా పావులు కదుపు తున్నారు.మరో వైపు ఈసీ కూడా భారత ఎన్నికల సంఘం కేంద్ర పాలకపక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి జేబుసంస్థగా మారిందనే ఆరోపణలు, విమర్శలు అనేకం. స్వతం త్ర ప్రతిపత్తి గల ఈ రాజ్యాంగ సంస్థ పక్షపాతంతో అధికారంలో ఉన్న బీజేపీకి వంతపాడుతున్నదని ప్రజాసం ఘాలు, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికార పార్టీకి అనుకూలంగా లక్షల ఓట్లు తొలగించి విపక్షాల ఓటమికి కారణమైందనే ఆరోపణలు ఈ మధ్యకాలంలో మిన్నంటుతున్నాయి.సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పక్కనపెట్టి, ఎలక్షన్ల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, కేంద్ర ప్రభుత్వం కొత్త గా తీసుకువచ్చిన చట్టం ఏకపక్షంగా ఉండటంతోనే ఎన్నికల కమిషన్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదనే విమర్శ కూడా ఉంది. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీచేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది.అయితే, ఈ క్రమంలో ఈసీ వ్యవహరించిన తీరు పై అనుమానాలు రాకమానదు. ఎన్నికలు నిస్సందేహం గా, నిష్పక్షపాతంగా జరగాలి. ఎన్నికల పవిత్రతను కాపాడాల్సిన అంతిమ బాధ్యత ఎన్నికల సంఘంపైనే ఉం టుంది. కానీ, కంచె చేను మేసిందన్నట్లుగా ఎన్నికల సం ఘం నిర్ణయం ఉన్నది. నిజంగానే అభ్యంతరాలు ఉంటే వివరణ కోరాల్సింది. అయితే, ఎన్నికల కమిషన్ అలా చేయలేదు. తెలంగాణలో ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా, మీనాక్షికి సంబంధం లేని కేసులో వచ్చిన నోటీసులను సాకు చూపి నామినేషన్ తిరస్కరించడం సబబు కాదు. ఈ తతంగం వెనుక బీజేపీ ఉందనే ప్రచారం జరుగుతున్నది.మొన్నటికి మొన్న తమిళనాడులో గవర్నర్ అవలంబించిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించింది. అక్కడ ప్రజలు ఎన్నుకున్న అతిపెద్ద పార్టీని ప్రమాణస్వీకారానికి పిలువకుండా, రెండు రెండు ఆరు అన్నట్లుగా గవర్నర్ వ్యవహారశైలి ఉన్నది. బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరించి తన సీటు గౌరవాన్ని తగ్గించారు. గవర్నర్‌కు సొంతంగా నిర్ణయాలు తీసుకునే అధికారం చాలా పరిమితమని తెలిసి కూడా కర్రపెత్తనానికి ఒడిగట్టారు. రాజ్యాంగ పరిషత్ చర్చల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గవర్నర్ల పాత్రను చాలా స్పష్టంగా వివరించారు.బ్రిటిష్ పార్లమెంటరీ విధానంలోని 'ది కింగ్ కెన్ డూ నో రాంగ్' అనే సూత్రం తెలిసినట్టుగా లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చూసినా తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్‌కు ముఖ్యమంత్రిగా మొదటి అవకాశం ఇవ్వాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం, అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏ ఒక్క పార్టీకి లేదా కూటమికి స్పష్టమైన మెజారిటీ రానప్పుడు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అతి పెద్ద పార్టీ నాయకుడిని ఆహ్వానించే విచక్షణాధికారం గవర్నర్‌కు ఉంటుంది.అయితే, ఎమ్మెల్యేల సంతకాలు ముందే కావాలని గవర్నర్ పట్టుబట్టారు. ఇది ముమ్మాటికీ గతంలో ఎన్నడూ లేని కొత్త నిబంధనలను సృష్టించడమేనని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ తతంగాన్ని చూశాక గవర్నర్ వ్యవస్థ అనేది కేంద్ర ప్రభుత్వం చేతుల్లో పావుగా మారిందని అందరికీ అర్థమైపోయింది. మెజారిటీ ఉందో, లేదో తేల్చాల్సింది లోక్‌భవన్ గదుల్లో కాదు కదా? ఈ ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి విజయ్ వద్ద మ్యాజిక్ ఫిగర్ లేదని సాకు చూపుతూ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించక, ప్రజా తీర్పును లోక్‌భవన్ అవమానించింది. అసెంబ్లీ వేదికగా మాత్రమే బలనిరూపణ జరగాలని సుప్రీంకోర్టు గతంలో పలు తీర్పుల్లో స్పష్టం చేసిన విషయాన్ని మరువరాదు.

## ఫోటోగ్రాఫర్లకు నికాన్ అధునాతన శిక్షణ




పెద్దపల్లి,జూన్16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే దిశగా పెద్దపల్లి జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒక కీలక అడుగు వేసింది. నికాన్ కంపెనీ భాగస్వామ్యంతో మంగళవారం పెద్దపల్లిలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం స్థానిక ఫోటోగ్రాఫర్లలో ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా నికాన్ ఫ్యాకల్టీ శరవణ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, అత్యాధునిక కెమెరాల వినియోగం మరియు నాణ్యమైన ఛాయాచిత్రాలను తీయడంలో పాటించాల్సిన మెళకువలపై విలువైన సూచనలు చేశారు.మారుతున్న మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని,ఫోటోగ్రాఫర్లు కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వృత్తిలో రాణించేందుకు ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చి,వృత్తిపరమైన ఎదుగుదలకు దోహదపడే ఇటువంటి వర్క్‌షాపులు ఫోటోగ్రాఫర్లకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ఫోటోగ్రాఫర్లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్‌తో పాటు నికాన్ కంపెనీ ప్రతినిధులు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

### – రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి




పెద్దపల్లి,జూన్16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని,ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.జి.చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లిలో జిల్లా అధికారులకు నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి.శ్రీనివాసరావు,మొహ్సినా పర్వీన్,దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ,కొప్పుల వెంకటరెడ్డి,డిసిపి రాంరెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.జి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత,జవాబుదారీతనాన్ని పెంపొందించే శక్తివంతమైన సాధనమని అన్నారు.ప్రతి భారతీయ పౌరుడికి ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని పొందే హక్కును సెక్షన్-3 కల్పిస్తుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబాలకు ఆర్టీఐ దరఖాస్తులపై ఎటువంటి ఫీజు అవసరం లేదని తెలిపారు.సమాచారాన్ని అందించేందుకు అయ్యే ఖర్చు ఎంత అనేది ప్రజా సమాచార అధికారులు ముందుగానే దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు.చట్టం ప్రకారం 30 రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని,గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.30 రోజుల్లో సమాచారం అందకపోతే సమాచార కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సమాచారం ఇవ్వకపోవడం వల్ల దరఖాస్తుదారునికి నష్టం సంభవిస్తే పరిహారం కోరే అవకాశం కూడా చట్టంలో ఉందని వివరించారు.ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో అవసరమైతే మూడో పక్ష సమాచారాన్ని కూడా వెల్లడించవచ్చని తెలిపారు.ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి,మొదటి అప్పీలేట్ అథారిటీ,రెండో అప్పీలేట్ అథారిటీ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్-2లో నిర్వచనాలు,సెక్షన్-3లో సమాచార హక్కు,సెక్షన్-4లో స్వచ్ఛంద సమాచార ప్రకటన,సెక్షన్-5లో పీఐఓల నియామకం,సెక్షన్-6లో దరఖాస్తు విధానం,సెక్షన్-7లో సమాచారాన్ని అందించే విధానం,సెక్షన్-8లో మినహాయింపు సమాచారం,సెక్షన్-9లో కాపీరైట్ పరిరక్షణ,సెక్షన్-10లో సమాచార విభజన,సెక్షన్-11లో మూడో పక్ష సమాచారం,సెక్షన్-18లో ఫిర్యాదుల విచారణ,సెక్షన్-19లో అప్పీలు,సెక్షన్-20లో జరిమానాలు,సెక్షన్-22లో చట్టానికి ప్రాధాన్యం,

సెక్షన్-24లో మినహాయింపు పొందిన సంస్థలు,సెక్షన్-25లో వార్షిక నివేదిక,సెక్షన్-26లో అవగాహన కార్యక్రమాలు,సెక్షన్-27,28లలో నియమాల రూపకల్పన వంటి అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి అధికారి ఆర్టీఐ చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని,అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని,శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని,సమాచార హక్కు చట్టాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయరాదని,అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని ప్రధాన సమాచార కమిషనర్ స్పష్టం చేశారు.

**ఆర్టీఐ మార్గదర్శకాలను అధికారులు చేయాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సూచించిన మార్గదర్శకాలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.ఆర్టీఐ చట్టం అమలులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన 570 మందికి పైగా ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా అధికారులు చట్టంపై మరింత అవగాహన పెంపొందించుకుని,దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు గంగయ్య,సురేష్ జిల్లా స్థాయి అధికారులు,వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు,మొదటి అప్పీలేట్ అథారిటీలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన

## వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్, జూన్ 16(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది, ఓపి విభాగం, ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్, విభాగాలు, పలు వార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు.

అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు.



మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణా జరగకూడదన్నారు. నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసిల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు

### - వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, జూన్ 16 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రంలో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జే పి ఆర్ ఫంక్షన్ హాల్ ముందు పోలీస్ సిబ్బంది తో కలిసి ఎస్సై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హించారు. ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ మాట్లా డుతూ మద్యం తాగి



వాహనం నడపడం వల్ల యాక్సిడెంట్లు ఎక్కువ జరిగే అవకాశం ఉందని మద్యం తాగినప్పుడు వాహనాలు నడపవద్దని ఎస్సై తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తి కి యాక్సిడెంట్ వల్ల ఏమన్నా జరిగితే వారి యొక్క కుటుంబం వీధిన పడే అవకాశం ఉందని వాహనదారులను వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో కొనసాగుతున్న సమ్మె

### – యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి



పెద్దపల్లి,జూన్16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అందరి సహకారంతో మార్బుల్,టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగుతోందని యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి తెలిపారు.మంగళవారం యూనియన్ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల10న ప్రారంభమై 20 వరకు కొనసాగనున్న బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు.బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ కు సహకరిస్తున్న మేస్త్రీలు,ఇంటి యజమానులు,బిల్డర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే మరో 4 రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి మోహన్,తిరుమల్,గడ్డం మధు,రవీందర్ రావు,పప్పు,రాజేష్,లోకేష్,రమేష్,శ్రీనివాస్,సదయ్య,రవీందర్,శ్రీశైలం,మనీష్,సురేష్, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

### - విద్యుత్ అధికారి ఆనందరావు నిర్లక్ష్యం వల్ల అశోక్ మృతి

### - మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్



ధర్మారం, జూన్ 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన కట్ట అశోక్ తేదీ 15.6.2026 సోమవారం రోజున మధ్యాహ్నం అందాద సమయం 13.00 గంటల ప్రాంతం లో మేడారం గ్రామానికి చెందిన కట్ట అశోక్ వయస్సు (34) సంవత్సరాలు అను అతడిని మేడారం గ్రామా లైన్ మెన్ అయిన సోంపి ఆనందరావు పెద్దపల్లి నివాసుడు అను అతడు ట్రాన్స్ఫార్మర్ యొక్క ఫ్యూజ్ వైర్ వేయమనగా అందుకు అతను ఫ్యూజ్ వైర్ వేస్తుండ గా ఆనంద రావు ట్రాన్స్ఫార్మర్ యొక్క ఏ బి స్విచ్ ఆఫ్ చేయక పోవడం వల్ల ట్రాన్స్ఫార్మర్ పైన ఉన్న అశోక్ కి కరెంట్ విద్యుత్ షాక్ తగిలినది. వెంటనే అతడిని హసుపత్రి కి తరలిచినారు. మంగళవారం రోజున తెల్లవారు జామున హైదరాబాద్ లోని యశోద హసుపత్రి లో కరెంట్ షాక్ వల్ల అయినా గాయాలతో మరణించినాడు. ఆనంద్ రావు యొక్క నిర్లక్ష్యం వల్ల తన భర్త చనిపోయినాడు అని అశోక్ భార్య అయినా కట్ట స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం జిల్లా కన్వీనర్‌గా పెంట రాజేష్ పటేల్

పెద్దపల్లి,జూన్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ మున్నూరు కాపు సంఘం-పటేల్స్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా పెంట రాజేష్ పటేల్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండ దేవయ్య ఆయనను నియమిస్తూ బాధ్యతలు అప్పగించగా,మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో రాజేష్



పటేల్ జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా జిల్లా కో-కన్వీనర్లుగా జొన్నల రవి,తూముల శ్రీను,దొడ్ల దేవేందర్,బాలకృష్ణ,రాజేశం లను నియమిస్తున్నట్లు ప్రకటించారు ఈ సమావేశంలో నూతన కమిటీ సంఘ బలోపేతంపై తమ కార్యాచరణను ప్రకటించింది.మున్నూరు కాపు సంఘాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామని రాజేష్ పటేల్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామస్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను ముమ్మరం చేయడంతో పాటు,గ్రామ,మండల కమిటీల ఏర్పాటు ద్వారా జిల్లా కమిటీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో సంఘ నిర్మాణం చేపట్టి, ప్రజాస్వామ్య పద్ధతిలో జరగనున్న రాష్ట్ర కమిటీ ఎన్నికలకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.మున్నూరు కాపు సమాజ ఐక్యత,అభివృద్ధి,హక్కుల సాధన కోసం జిల్లాలోని సభ్యులందరూ సంఘటితమై ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బోల్సాలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- తన భర్తను హత్య చేశారంటున్న భార్య
- క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌తో రంగంలోకి దిగిన పోలీసులు



తానూర్, జూన్ 16: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోల్సా గ్రామంలో కందురోల్లా పీరాజీ (35) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు, ఈ సంఘటన మంగళవారం స్థానికంగా కలకలం రేపింది, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన పీరాజీ స్థానిక బస్టాండ్ సమీపంలోని ఓ చెట్టుకు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు, అయితే ఇది ఆత్మహత్యా లేక హత్యనా అనే కోణంలో మిస్టరీ నెలకొంది. తన భర్తను ఎవరో హత్య చేసి, ఆపై చెట్టుకు వేలాడదీశారని మృతుడి భార్య లక్ష్మి ఆరోపించింది.

**పోలీసుల దర్యాప్తు....** ఘటనా స్థలానికి భైంసా ఏఎస్పీ సాయికిరణ్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు, కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌ను రంగంలోకి దించి పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు, ఏఎస్పీ సాయికిరణ్ బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు, అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు, మృతుడికి మూడేళ్ల కూతురు ఉంది.

# నిర్మల్ సర్కిల్‌లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యటన

- వర్షాల వల్ల దెబ్బతిన్న లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎండీ
- నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు సత్వర చర్యలు
- కడెం, పెంబి అటవీ ప్రాంతాల్లో 'కవర్డ్ కండక్టర్ల' ఏర్పాటుకు ఆదేశం
- సిబ్బంది భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి



నిర్మల్, జూన్ 16 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి):
నిర్మల్ సర్కిల్ పరిధిలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. కడెం సెక్షన్ పరిధిలోని లింగాపూర్, ఖానాపూర్ సెక్షన్ పరిధిలోని మాస్కాపూర్ గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న విద్యుత్ లైన్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి విద్యుత్ పునరుద్ధరణ పనులను సమీక్షించారు. వర్షాకాలం, ఈదురుగాలుల సమయంలో చెట్ల కొమ్మలు విద్యుత్ లైన్లపై పడటం వల్ల జరిగే అంతరాయాలను నివారించడానికి ముందస్తుగా అన్ని సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కడెం విద్యుత్ ఉపకేంద్రం పరిశీలన..**
అనంతరం ఆయన 33/11 కేవీ కడెం విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించారు. సబ్ స్టేషన్ పనితీరు, నిర్వహణ కార్యకలాపాలు, వినియోగదారులకు అందుతున్న సేవల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, ముందస్తు ప్రణాళికలతో విద్యుత్ అంతరాయాలను సాధ్యమైనంత వరకు తగ్గించాలని స్పష్టం చేశారు.

**అటవీ ప్రాంతాల్లో 'కవర్డ్ కండక్టర్లు'**
కడెం, పెంబి అటవీ ప్రాంతాల గుండా వెళ్తున్న 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్లపై 'కవర్డ్ కండక్టర్లను' ఏర్పాటు చేయాలని సీఎండీ ఆదేశించారు. సుదూర అటవీ ప్రాంతాలలో వర్షాల సమయంలో చెట్ల కొమ్మలు విరిగి పడటం వల్ల తరచూ విద్యుత్ నిలిచిపోతుందని, ఈ కవర్డ్ కండక్టర్ల ఏర్పాటు ద్వారా ఆ సమస్యను పూర్తిగా నివారించవచ్చని ఆయన వివరించారు.

**ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా వ్యవస్థ**
కడెం, పెంబి, దస్తురాబాద్ పరిధిలోని అన్ని 33 కేవీ సబ్ స్టేషన్లకు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ తెలిపారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల ఎక్కడైనా లైన్లు తెగిపోతే, వెంటనే ఈ ప్రత్యామ్నాయ లైన్ల ద్వారా వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ అందించవచ్చని పేర్కొన్నారు.

**తాళ్లపేటకు కొత్త సబ్ స్టేషన్.. లైన్ల ఆధునీకరణ**
తాళ్లపేటకు కొత్తగా 132 కేవీ సబ్ స్టేషన్ మంజూరైందని సీఎండీ వెల్లడించారు. అలాగే నిర్మల్ 220 కేవీ సబ్ స్టేషన్ నుండి 132 కేవీ ఖానాపూర్‌కు వచ్చే లైన్‌ను 'డబల్ సర్క్యూట్' చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల మూడు ప్రాంతాల గుండా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు వీలు కలుగుతుందని వివరించారు.

**సిబ్బంది భద్రతకే ప్రథమ ప్రాధాన్యం**
విద్యుత్ లైన్లపై విధులు నిర్వహించే సమయంలో ఓ అండ్ ఎం సిబ్బంది తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని సీఎండీ స్పష్టం చేశారు. "భద్రతే మొదటి కర్తవ్యం" అనే స్ఫూర్తితో ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాల నివారణకు సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు మరియు భద్రతా ఉపకరణాలను విధిగా వినియోగించేలా చూడాలన్నారు. ఫీల్డ్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు:**
ఈ పర్యటనలో నిర్మల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాథోడ్ సుభాష్, డీఈ (ఆపరేషన్) నిర్మల్ శ్రీ డి. నాగరాజు, డీఈ కన్స్ట్రక్షన్) శ్రీ భాస్కర్, సాంకేతిక విభాగానికి చెందిన డీఈ శ్రీ తిలక్, ఏడీఈ (ఆపరేషన్) ఖానాపూర్ శ్రీనివాస్, మరియు సంబంధిత సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ బాలిక ఆత్మహత్యకు కారకుడైన నిందితుడి అరెస్ట్: భైంసా రూరల్ సీఐ



నిర్మల్,జూన్ 16(ప్రజా కలం జిల్లా ప్రతినిధి) ప్రేమ, పెళ్లి పేరిట మాయమాటలు చెప్పి మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆమె ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు, భైంసా రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం. ప్రవీణ్ కుమార్ కేసు వివరాలను వెల్లడించారు,నిర్మల్ జిల్లా కుబీర్ మండలం సౌనా గ్రామానికి చెందిన చిట్టెల్కర్ సాయినాథ్ (33), వృత్తిరీత్యా ట్రాక్టర్ డ్రైవర్. ఇతడు అదే మండలానికి చెందిన ఒక మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నాడు, ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు, ఆ తర్వాత పెళ్లి చేసుకోనని నిందితుడు నిరాకరించడంతో, తీవ్ర మనస్తాపానికి గురైన బాధిత బాలిక ఆత్మహత్య చేసుకుంది,బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుబీర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 93/2026 కింద కేసు నమోదైంది, ఈ ఘటన అనంతరం నిందితుడు పరారయ్యాడు.

ప్రత్యేక బృందంతో గాలింపు – అరెస్ట్:
పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ టీమ్‌కు అందిన ఖచ్చితమైన సమాచారంతో, జూన్ 16న (16-06-2026) ఉదయం బాకోట్ గ్రామ శివారులో నిందితుడు చిట్టెల్కర్ సాయినాథ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు,విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించాడు, అతని వద్ద నుండి ఒక ఒప్పో కంపెనీ నీలం రంగు మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి రిమాండ్ విధించిందని, కేసు తదుపరి విచారణ కొనసాగుతోందని సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# కూసుమంచిలో విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు.



పాలేరు జూన్ 16( ప్రజా కలం న్యూస్ ) కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు ఫర్టిలైజర్ ఆప్ వాడకంలో రైతుల అనుభవాలను వివిధ జిల్లాల నుండి తెలుసుకున్నారు. అనంతరం కూసుమంచి మండలం వ్యవసాయ విస్తీర్ణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని, గ్రామాలలో రైతులకు ఎల్నినో ప్రభావం ,పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, క్లస్టర్ లోని రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పాలేరు గ్రామంలోని విత్తన ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని,నిలువ పట్టికను ప్రదర్శించాలని సూచించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఆత్మ శ్రీమతి సరిత ,కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి రామడుగు వాణి, కూసుమంచి మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- నూతన ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు
- వైరా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, నూతనంగా నిర్మాణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం/ వైరా, జూన్ 16( ప్రజా కలం న్యూస్ )
ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు.



అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయ సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు.పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ఖమ్మం/సింగరేణి, జూన్ 16( ప్రజాకలం న్యూస్)
పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు.పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా



పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల



పాలేరు జూన్ 16 (ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండలం పరిధిలోనే మంగళవారం నేలపట్ల గ్రామంలో ఇటీవల కాలంలో స్వర్గస్తులైన కీ. శే.ఎర్రబోయిన వీరాస్వామి, కుటుంబాన్ని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి,పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

**- ఫాదర్ కొమ్ము ఆంతోనీ**



పాలేరు జూన్ 16( ప్రజా కలం న్యూస్)
పాలేరు అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలు పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేశారు. పాలేరు విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంతోనీ చేతుల మీదుగా 500 మంది విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులను, నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫాదర్ కొమ్ము ఆంతోనీ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు బ్యాగులను, నోట్ పుస్తకాలను అందించే కార్యక్రమం ఈసారి కూడా నిర్వహించామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తానూర్‌లో 'డీఏపీ' దందా:

## ప్రభుత్వ ధర రూ.1350.. అమ్ముతోంది రూ.1750 కి!




తానూర్, జూన్ 16(ప్రజా కలం): మండలంలో కొందరు పెస్టిసైడ్ దుకాణాదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారు, వర్షాకాలం సాగు పనులు ఊపందుకుంటున్న తరుణంలో.. డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని డీఏపీ ఎరువుల బస్తాలను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక డీఏపీ బస్తా విలువ రూ. 1,350 మాత్రమే ఉండాలి, కానీ, తానూర్ మండలంలోని వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి ఒక్కో బస్తాను ఏకంగా రూ1,750 కి విక్రయిస్తూ బ్లాక్ మార్కెట్ దందాకు తెరలేపారు, బహిరంగ మార్కెట్ ధర కంటే బస్తాపై అదనంగా రూ. 400 వసూలు చేస్తున్నా, ఇటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యాడు, స్థానిక వ్యవసాయ అధికారులు అంతా తెలిసినా 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, పెట్టుబడులు పెరిగిపోయి ఇప్పటికే నష్టాల్లో ఉన్న తాము, ఇప్పుడు ఎరువులను కూడా ఇంత భారీ ధరలకు కొనాల్సి రావడంపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ఈ నిలువుదోపిడీని అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు..

## నూతన ఎస్ఐ మహేందర్ కుమార్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ



మల్హర్ , జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి

కొయ్యూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ)గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్ కుమార్‌ను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కొయ్యూరు సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తెప్పల రజిత తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన ఎస్ఐ కి సన్మానం...



మల్హర్, జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి... కొయ్యూరు నూతన ఎస్ఐ పి మహేందర్ యాదవ్‌ను మంగళవారం టిప్పర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు కొయ్యూరు ఉప సర్పంచ్, లాకావత్ సవేందర్, ఉపాధ్యక్షులు ఎస్. రమేష్, కోశాధికారి ఎస్. బాపు, కార్యదర్శి ఏ. రమేష్ రావు, గౌరవ అధ్యక్షులు ఎల్లా స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుంచి కింద పడి గీత కార్మికుడు మృతి

### నివాళులు అర్పించి సంతాపం తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు



( వరంగల్/ పర్వతగిరి) జూన్ 16, ప్రజాకలం ప్రతినిధి పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన దోనికేనా శ్రీనివాస్ ప్రమాదవ శాత్తు సోమవారం సాయంత్రంతాటి చెట్టు నుండి కింద పడి తీవ్ర గాయలై మృతి చెందగా మంగళవారం MGM మార్చురీ లో పార్థివ దేహనికి నివాళులు అర్పించి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అన్నీ విధాలుగా శ్రీనివాస్ కుటుంబన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచు ఐలపాక స్వరూప రవీందర్, మండల బీసీ సెల్ నాయకులు ఆడేపు కుమారస్వామి, సొసైటీ మాజీ డైరెక్టర్ మోహన్ నాయక్, పర్వతగిరి మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్ వారితో పాటు ఇతర వారి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సంచలన నిర్ణయం

**– ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటి, నల్లా పన్ను మినహాయింపు**

**– చౌటపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం అద్భుత నిర్ణయం**

**– పదో తరగతి టాపర్లకు 5,116/- నగదు బహుమతి**

( వరంగల్/పర్వతగిరి) జూన్ 16, ప్రజాకలం ప్రతినిధి.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అడ్మిషన్లను పెంచడం, విద్యను ప్రోత్సహించడమే ధ్యేయంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మంగళవారం చౌటపల్లి గ్రామపంచాయతీ



కార్యాలయంలో సర్పంచ్ మట్టపెల్లి వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన, ఉపసర్పంచ్ పెసరి దర్గేష్, వార్డు సభ్యుల సమక్షంలో అత్యవసర గ్రామపంచాయతీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రెండు ముఖ్యమైన ఏకగ్రీవ తీర్మానాలను ఆమోదించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ తీసుకుని, చదువుకునే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ఇంటి పన్ను, నల్లా (వాటర్) పన్నును పూర్తిగా మినహాయిస్తున్నట్లు తీర్మానించారని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గానూ వారికి 5,116/- నగదు బహుమతిని అందించాలని తీర్మాణం చెసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్టపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, గ్రామంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని, గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పిల్లలను చౌటపల్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి పన్ను మినహాయింపులు, బహుమతులు పొందాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అశోక్ నాయక్, ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులైన చిడిమిల్ల అశోక్, చామంతుల లక్ష్మి, మట్టపెల్లి నిఖిల్ రావు, గౌరారపు నరసింహస్వామి, గౌరారాపు అయిలయ్య, నాతి నర్సమ్మ, రాజబోయిన అరుణ, చెన్నూరి సుభద్ర, దామెర రమ పంచాయతీ సిబ్బందిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలపై దాడులు చేస్తే

# యువత తిరగబడటం ఖాయం

**– బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర విభజన విభాగం అధ్యక్షుడు నందిగామ రాజ్ కుమార్ (జానీ)**

**– నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి**

ఖమ్మం జూన్ 16(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జెడ్పి సెంటర్ నందు జరిగింది . దేశంలో ప్రశ్నించే గొంతుకలపై , యువతపై జరుగుతున్న మతోన్మాద దాడులను సహించేది లేదని , రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను ప్రాణాలర్పించి అయినా కాపాడుకుంటామని నందిగామ రాజ్ కుమార్ జానీ స్పష్టం చేశారు . జైపూర్‌లో కాక్రొచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు "అబ్ జిత్ దీప్కే పైన" జరిగిన దాడిని నిరసిస్తూ ఖమ్మం గడ్డపై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం జరిగింది . నందిగామ రాజ్ కుమార్ జానీ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పాలకుర్తి కృష్ణ, ప్రముఖ నాయకులు పెళ్లూరి విజయ్ కుమార్ లు హాజరయ్యారు . ఈ సందర్భంగా విద్యార్థులు , యువత , మేధావులతో కలిసి వారు కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు . ఈ సందర్భంగా నందిగామ రాజ్ కుమార్ జానీ మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా యువత ఆందోళన చెందుతోంది . ఎంతోమంది విద్యార్థులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాజస్థాన్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అబ్ జిత్ దీప్కే పై ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాకేష్ గుర్జర్ దాడికి తెగబడటం దుర్మార్గం అని అన్నారు . తిప్పికొట్టిన యువత శాంతియుతంగా పోరాడే వారిపై రౌడీ రాజకీయాలు చేయాలని చూస్తే యువత ఊరుకోదని , అరాచకాన్ని తిప్పికొట్టి బుద్ధి చెప్పడం జరిగిందని జానీ పేర్కొన్నారు . బత్తాయిలు మీ పాత పద్ధతులు , రౌడీ రాజకీయాలు ఇకపై



సాగవు . ఇది తెలంగాణ... ఇది ఖమ్మం గడ్డ ఇక్కడ మీ పప్పులు ఉడకవు . శాంతియుతంగా పోరాడే వారిపై దాడులు చేస్తే , అంతకంటే వంద రెట్లు బలంగా రివర్స్ అవుతుంది ... జాగ్రత్త" అని హెచ్చరించారు . ఈ సభలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ , జిల్లా చైర్మన్ పాలకుర్తి కృష్ణ, నాయకులు పెళ్లూరి విజయ్ కుమార్ లు మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు రాజ్యాంగం ద్వారా కల్పించిన "భావ ప్రకటన స్వేచ్ఛను" కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు . ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మనమంతా కలిసికట్టుగా నిలబడాలని పిలుపునిచ్చారు . అబ్ జిత్ దీప్సేపై దాడికి తెగబడ్డ దోషులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . న్యాయం జరిగే వరకు , యువత భవిష్యత్తుకు భరోసా దక్కే వరకు తమ పోరాటం ఆగదని , యువత , మేధావులు అంతా కలిసికట్టుగా కదలిరావాలని నేతలు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల చిట్టిమల్లు , కొరివి ధనలక్ష్మి , సామజిక తెలంగాణ ఉద్యమకారుడు అబ్దుల్ రెహమాన్ , రమా దేవి , దగ్గుపాటి రమా , గ్లోరీ , మరియా కుమారి , రోజా , అహల్య , పద్మ, మాదిగ హక్కుల పోరాట సమితి కుక్కల రామకృష్ణ , సమ్మన్న , నాగుల్ మీరా , సైదేశ్వరరావు తదితరులు భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత , ఉద్యమకారులు పాల్గొన్నారు.

## క్యాబినెట్‌లో ఉద్యోగుల సమస్యలపై నిర్ణయం తీసుకోవాలి

**- పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**- కనీసం 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలని విజ్ఞప్తి**

**- ఆరోగ్య పథకం పేరిట 1.5 శాతం వేతన కోతను నిలిపివేయాలని కోరిన ఉద్యోగ సంఘాలు**

**- జేఏసీ నిర్ణయాలు అన్ని రిజిస్టర్డ్ సంఘాలతో చర్చించిన తర్వాతే తీసుకోవాలని సూచన**

**- ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్**

**- మరుపట్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్, హనుమకొండ**

జూన్ 16 వరంగల్ :-
(ప్రజా కలం ప్రతినిధి)



జూన్ 18న జరగబోయే రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై చర్చించి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావలసిన పీఆర్సీ ప్రకటించకుండా కేవలం 5 శాతం ఐఆర్ ఇచ్చి చేతులు దులుకుందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల పరిష్కారంలో ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు.

**ఉద్యోగ సంఘం ప్రధాన డిమాండ్లు:**

1. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి.
2. పీఆర్సీ నివేదికను తెప్పించి ప్రస్తుత నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీసం 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి.
3. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి సంబంధించి ఇప్పటివరకు స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించకపోయినా, ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల మూల వేతనంలో 1.5 శాతం కోత విధించడం సరికాదన్నారు.

ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల కింది స్థాయి ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల జేఏసీ తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్రంలోని అన్ని రిజిస్టర్డ్ సంఘాలతో చర్చించి, రాష్ట్ర స్థాయి సంఘాల ఆమోదం పొందిన తర్వాత మాత్రమే ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.ఆరోగ్య పథకం పేరుతో ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాల నుంచి 1.5 శాతం కోత విధించే ప్రక్రియను వెంటనే నిలిపివేసి, ఆ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## మాదిగ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**- డ్రాప్‌అవుట్ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలి**

**- ఎస్సీ వర్గీకరణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- విదేశీ విద్య, ఉద్యోగాలకు యువత ముందుకు రావాలి**

**- జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి**

**- గో టు విలేజ్ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుల పిలుపు**

జూన్ 16 ఐనవోలు/హన్మకొండ:(ప్రజాకలం ప్రతినిధి)

మాదిగ బిడ్డలు చదువుకు దూరం కాకుండా విద్యను కొనసాగించి ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా ఐలోని గ్రామంలో సింగారం చంద్రమౌళి మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొక్కల నారాయణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు సురేందర్ మాదిగ మాట్లాడుతూ, విద్యాసంస్థలు ప్రారంభమైన నేపథ్యంలో డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించాలని సూచించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 సంవత్సరాల పోరాట ఫలితంగా సాధించిన ఎస్సీ వర్గీకరణ అవకాశాలను మాదిగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్య, ఉద్యోగ అవకాశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, విదేశీ విద్య కోసం ప్రభుత్వం



అందించే రుణ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా ఎమ్మార్పీఎస్ నాయకులను సంప్రదించాలని తెలిపారు.అలాగే జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాలు, మండల కేంద్రాల్లో జెండా పండుగగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బరిగల ఏలియా మాదిగ ఉపాధ్యక్షులు బొక్కల అనిల్ మాదిగ జిల్లా నాయకులు మరుపట్ల దేవదాసు మరుపట్ల నరేష్ ఇతర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో పాము

### – సిబ్బందికి తప్పిన ప్రమాదం

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 16, ప్రజాకలం ప్రతినిధి.



పర్వతగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఉదయం స్వల్ప కలకలం చోటుచేసుకుంది. కార్యాలయాన్ని తెరవడానికి వచ్చిన వీఆర్ఏ కేదారి తలుపులు తెరవగానే లోపల పాము కనిపించడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యాడు. పరిస్థితిని గమనించిన పాము కార్యాలయంలోని బీరువా కిందకు చేరుకుంది. సమాచారం అందుకున్న కార్యాలయ సిబ్బంది, స్థానికులు అప్రమత్తమై పామును బయటకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పాము మృతి చెందింది. కార్యాలయ సిబ్బందికి, వచ్చిన ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పాడే మోసిన సర్పంచ్ బండి స్వామి



మల్హర్, జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తిక్క మల్లేష్ పటేల్ కుమారుడు తిక్క సత్యనారాయణ పటేల్ మంగళవారం అకాల మరణం చెందారు. ఆయన మృతితో గ్రామంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి.విషయం తెలుసుకున్న తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి గారు, మాజీ సర్పంచ్ అశోక్ రావు గారు, మరియు పూల రాజయ్య పటేల్ గారు మృతుని నివాసానికి చేరుకుని భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో వారు స్వయంగా పాల్గొని, సత్యనారాయణ పటేల్ పాడే మోసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మరియు స్థానికులు పెద్ద ఎత్తున, అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ పటేల్‌కు కన్నీటి నివాళులు అర్పించారు.

## జీహెచ్ఎంసీ చెత్త టిప్పర్ ఢీకొని ఇద్దరు ఆటో డ్రైవర్లు మృతి

హైదరాబాద్ : జీహెచ్ఎంసీ చెత్త టిప్పర్ ఢీకొని ఇద్దరు ఆటో డ్రైవర్లు మృతి చెందారు. మీర్పేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో మండమల్లమ్మ చౌరస్తా వద్ద ఆటో పాడైపోయిందని సంతోష్(26) అనే ఆటో డ్రైవర్ తన స్నేహితులు ప్రసాద్, సునీల్(33)లకు సమాచారం ఇచ్చాడు. మండమల్లమ్మ చంద్రా గార్డెన్స్ వద్ద సంతోష్ ఆటోను తన ఆటోకు తాడుతో కట్టి తరలించేందుకు సునీల్, ప్రసాద్ సిద్ధమయ్యారు. ఆదే సమయంలో ఎల్బీనగర్ వైపు నుండి వేగంగా వచ్చిన జీహెచ్ఎంసీ చెత్త టిప్పర్ వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంతోష్ అక్కడికక్కడే మృతి చెందగా, సునీల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు.

## బాలికపై అత్యాచారం మరియు హత్యాయత్నం చేసిన గౌస్‌ని వెంటనే ఉరి తీయాలి

**- దుర్గా వాహిని విశ్వహిందూ పరిషత్**

హైదరాబాద్ : ఖమ్మం లోని 12 ఏళ్ల బాలిక పై 50 ఏళ్ల మహ్మద్ గౌస్ పాషా లైంగిక దాడి చేయడమే కాకుండా మేడ పై నుంచి కిందకు తోసేయడం అత్యంత దారుణమని విశ్వ హిందు పరిషత్ దుర్గా వాహిని ప్రాంత సంయోజిక వాణి సక్కుబాయి అన్నారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలికను వాణి సక్కుబాయి , దుర్గా వాహిని ప్రాంత సభ్యులు శిరీష, భవాని గాయత్రీలు పరామర్శించారు. అనంతరం వాణి సక్కుబాయి మాట్లాడుతూ.. బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడిని సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించి వెంటనే ఉరి తీయాలన్నారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం తక్షణం అందించాలని, ఇంట్లో ఒకరికి ప్రభ్యుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి యావత్ సమాజం అండగా ఉండాలని తెలిపారు

## ఒకే కుటుంబంలోని ముగ్గురు ఆత్మహత్య

నెల్లూరు : సంగం మండలం దువ్వూరు గ్రామంలో విషాదం నెలకొంది. ఇంట్లో రిటైర్డ్ టీచర్ మధు కుటుంబం ముగ్గురు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని..విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరణ వాంగ్మూలం బీరువాలోని ఫోటో అల్బంలో వుందని ఒక చీటి రాసి బిరువాకు అతికించారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలి

సింగపూర్ : సింగపూర్లో భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భారతదేశంలో సింగపూర్కు ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను శిల్పక్ అంబులే వివరించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను ప్రోత్సహించాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను వివరించారు.సీఎం చంద్రబాబు మాట్లాడుతూ. షిప్ బిల్డింగ్కు, సివిల్ ఏవియేషన్లో ఎంఆర్వో కేంద్రాలు నెలకొల్పేందుకు అవకాశాలు ఉన్నాయి. ప్రకృతి సేద్యం విషయంలో కొత్త లక్ష్యాలను సాధిస్తున్నాం. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యానికి రైతులు ముందుకొచ్చారు. ప్రపంచ స్థాయి నాణ్యమైన ఉత్పత్తులు ఏపీలోని రైతులు పండిస్తున్నారు. హార్టికల్చర్ పంట ఉత్పత్తులు ఎగుమతులు చేసే స్థాయిలో ఉన్నాం. ఆహార రంగంలో ట్రేసబిలిటీ స్థాయికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాం. రోబోటిక్స్, మెడికల్ డివైసెస్, హార్డ్వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సహకారం కోరుతున్నామని అన్నారు.సింగపూర్ టెక్ రంగ అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల విషయంలో పొలిటికల్ సిస్టం, బ్యూరోక్రసీలో జాప్యం లేకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారు. పెట్టుబడులతోనే అభివృద్ధి, సంపద సృష్టి, ఉద్యోగ, ఉపాధి సాధ్యం అవుతుంది. భారతదేశాన్నినెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# పేరుకుపోయిన పూడికతోనే వరద ముప్పు

**స్లాబులు తొలగించి వరదకు దారి చూపుతున్నహైడ్రా - కొండాపూర్ జూబ్లీ గార్డెన్స్ లో హైడ్రా చర్యలు**

**వరద ముప్పు ప్రాంతాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ - స్లాబులు తొలగించిన దగ్గర గ్రిల్స్ ఏర్పాటు చేయాలంటూ ఆదేశం**



హైదరాబాద్: కాలువలపైన వేసిన స్లాబులే వరదకు కారణంగా నగరంలో పరిణమించింది. కనీసం డీ సిల్టింగ్ చేయడానికి కూడా అవకాశం లేకుండా చేయడంతో సమస్యల తీవ్రత పెరుగుతోంది. కొండాపూర్‌లోని జూబ్లీగార్డెన్, శంషాబాద్, అత్తాపూర్, రామ్‌దేవ్‌బాబానగర్ ప్రాంతాల్లో వరద ముప్పునకు నాలాల్లో పేరుకుపోయిన పూడికే ప్రధాన కారణంగా హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి క్షేత్ర స్థాయి పర్యటనలో తెలింది. ప్రతి 3 మీటర్లకు వరద కాలువలను ఓపెన్ చేసే వ్యవస్థ ఉంటే.. డీసిల్టింగ్ పనులు పూర్తి స్థాయిలో జరిగేవని స్థానిక అధికారులు చెప్పారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ డి. జోయెల్ డేవిస్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు. వందల మీటర్ల కొద్దీ స్లాబ్‌లు తెరవడానికి కూడా వీలు లేకుండా మూసేయడంతో లోతట్టు ప్రాంతాలలో పెద్దమొత్తంలో చెత్త పేరుకుపోయి వరద ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడ్డాయనేది క్షేత్రస్థాయిలో పర్యటించిన అధికారులు నిర్ధారించారు. బొటానికల్ గార్డెన్స్, శ్రీ రాంనగర్, కొండాపూర్ పోలీసు బెటాలియన్ నుంచి భారీగా వచ్చిన వరద మీనాక్షి టవర్స్‌కు చేరువలో ఉన్న మొండి కుంటకు చేరాలి. మొండికుంట నిండిన తర్వాత ఔటెలెట్ ద్వార ముల్లకత్వా చెరువులోకి వెళ్లాల్సిన వరద కాలువలు పూర్తిగా పూడుకుపోవడంతో జూబ్లీ గార్డెన్స్ ను వరద ముంచెత్తిందని చెప్పారు. స్లాబులు తొలగించి పూడికతీత..శనివారం నుంచే జూబ్లీగార్డెన్స్ ప్రాంతంలో నాలాలపై స్లాబులు తొలగించి పూడికను పెద్దయెత్తున హైడ్రా తొలగిస్తోంది. పక్కనే మీనాక్షి అపార్టుమెంట్స్ ఆవరణ నుంచి 2.15 మీటర్ల వైశాల్యంలో వెళ్లాల్సిన వరద కాలువ మీటరున్నరకు కుంచించుకు పోవడమే కాకుండా.. పైపులైను వేయడంతో వరద పోటెత్తుతోందని అధికారులు గుర్తించారు. అలాగే వరద కాలువను నేరుగా మొండికుంట చెరువులోకి వదిలేయకుండా.. మురుగు నీరును డైవర్ట్ చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన కాలువల అనుసంధానంలో ఉన్న లోపాలు కూడా వరద పోటెత్తడానికి కారణమైంది. ఈ సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిశీలించిన హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు. నాలాలపై అవసరమైన మేరకు స్లాబులు తొలగించి పూర్తిగా డీసిల్టింగ్ పనులు చేపట్టాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. డీ సిల్టింగ్ పనులు అయిన తర్వాత ఓపె న్ నాలాలను గ్రిల్స్‌తో మూసేయాలని సూచించారు. ప్రతి 3 మీటర్లకూ తెరచే విధంగా ఈ ఏర్పాట్లుండాలన్నారు.

## 12 ఏళ్ల మోదీ పాలన దేశ అభివృద్ధికి బలమైన పునాది

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

సికింద్రాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం దేశ అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల రంగాల్లో చారిత్రాత్మక మార్పులకు నాంది పలికిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించరు. బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ మాట్లాడుతూ 2014లో దేశ ప్రజలు మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసం గత 12 ఏళ్లలో ఫలితాలను ఇచ్చిందన్నారు. “విశ్వాసం – అభివృద్ధి – జనకల్యాణం” అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఆర్థిక రంగంలో దేశాన్ని ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెట్టేందుకు జీఎస్టీ అమలు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు. యువతలో స్వయం ఉపాధి అవకాశాలు పెరిగాయని, విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని తెలిపారు.సామాజిక సంక్షేమ రంగంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్లాది పేదలకు ఆరోగ్య భద్రత కల్పించామని, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ద్వారా మహిళలకు పొగరహిత వంట గ్యాస్ అందించామని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా పేదలకు గృహాలు నిర్మించామని చెప్పారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా పారిశుధ్య విప్లవం తీసుకువచ్చామని వివరించారు.మౌలిక సదుపాయాల అభివృద్ధిలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందే భారత్ రైళ్లు, కొత్త విమానాశ్రయాలు, ఆధునిక రైల్వే స్టేషన్లు, మెట్రో ప్రాజెక్టులు దేశాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయని గౌతమ్ తెలిపారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశామని, యూపీఐ చెల్లింపులు ప్రపంచానికి భారతదేశ సాంకేతిక సామర్థ్యాన్ని చాటాయని సంగప్ప పేర్కొన్నారు. ఆధార్ ఆధారిత సేవలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అవినీతిని తగ్గించి లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనాలు అందించగలిగామని చెప్పారు.జాతీయ భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం రాజీపడలేదని, సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడుల ద్వారా దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. అలాగే ఆర్టికల్ 370 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం అమలు, రామ మందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు, కోట్లాది కుటుంబాలకు ఉచిత ధాన్యం పంపిణీ చేసి ప్రజలకు అండగా నిలిచిందని వివరించారు.దేశం అభివృద్ధి చెందిన భారతంగా అవతరించేందుకు ప్రధాని మోదీ రూపొందించిన “వికసిత్ భారత్ ? 2047” లక్ష్య సాధనలో ప్రతి భారతీయుడు భాగస్వామి కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. దేశ అభివృద్ధి ప్రయాణం మరింత వేగంగా కొనసాగేందుకు ప్రజల ఆశీర్వాదం, సహకారం అవసరమని గౌతమ్ మరియు సంగప్ప పేర్కొన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్, సీనియర్ నాయకులు వెంకటరమణి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, సికింద్రాబాద్ మహంకాళి ఉపాధ్యక్షులు కనకట్ల హరి, ప్రధాన కార్యదర్శి లు నందు, రమేష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాంతీయ పార్టీలు మటాష్ !

హైదరాబాద్: భారత దేశం అంటేనే భిన్న పాంతాలు భిన్న మతాలు భిన్న ఆచారాలు. అందుకే ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా ఆయా చోట్ల ప్రాంతీయ పార్టీలు పుట్టుకుని వచ్చాయి. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగితే మరో పదేళ్ళకు దేశంలో ప్రాంతీయ పార్టీలు వచ్చాయి అంటే వాటిని ప్రజల ఆకాంక్ష గానే చూడాలని అంటున్నారు. జాతీయ స్థాయిలో సమాఖ్యగా కేంద్ర ప్రభుత్వం ఉన్నా రాష్ట్రాలలో ప్రజల మనోభావాలకు తగినట్లుగా ప్రాంతీయ పార్టీలు ఏర్పాటు కావడం సహేతుకమే అన్న వాదన కూడా ఉంది. అయితే ఇప్పటికి ఆరున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు అయిన ప్రాంతీయ పార్టీలు ఇపుడు క్రమంగా మనుగడ కోల్పో తున్నాయని వర్తమానంలో సాగుతున్న పరిణామాలు రుజువు చేస్తున్నాయి.



**పట్టు తప్పుతున్న తీరు :** దేశంలో ఒకనాడు ప్రాంతీయ పార్టీల హవా ఎలా ఉండేది అంటే కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో అవి కీలకమైన పాత్ర పోషించేవి. తమ బలాన్ని ఇచ్చి ప్రభుత్వాన్ని నిలబెట్టేవి. ఒక విధంగా చెప్పాలీ అంటే పాతిక నుంచి ముప్పయికి పైగా ప్రాంతీయ పార్టీలు దేశంలో కనిపించేవి. అవన్నీ ఆయా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏర్పడి బలమైన వాణిని వినిపించేవి. కానీ కాలక్రమేణ ప్రాంతీయ పార్టీలు పట్టు కోల్పోతున్నాయి. రాష్ట్రాలనే కాదు ఢిల్లీ కోటను సైతం శాసించిన ప్రాంతీయ పార్టీలు ఇపుడు కడు దైన్యంతో ఉన్నాయి. ఒకే ఒక్క ఓటమి ప్రాంతీయ పార్టీల మనుగడనే ప్రశ్నార్ధకం చేస్తోంది.

**వరుసగా కూలుతున్నాయి :** దేశంలో చూస్తే యూపీలో బీఎస్పీ, పంజాబ్ లో అకాలీదళ్, ఢిల్లీలో ఆప్, పశ్చిమ బెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్, అస్సాం లో ఏజీపీ ఇలా వరసబెట్టి లెక్క బెడితే కుప్ప కూలిన ఉదంతాలు తెలుస్తాయి. అంతే కాదు మహారాష్ట్రలో బలంగా ఉంటూ ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన శివసేన కూడా చీలిపోయింది. అలాగే శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీలోనూ భారీ చీలికలు వచ్చాయి. ఇక ఏపీలో వైసీపీ అలాగే తెలంగాణాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీలు అధికారం పోగానే పార్టీ నుంచి జంప్ చేస్తున్న సంగతిని అంతా చూస్తున్నారు. అంతే కాదు ప్రజలలో వచ్చిన సామాజిక భావజాల మార్పులతో సీపీఐ, సీపీఎం కూడా కనుమరుగు అయిపోయాయని గుర్తు చేస్తున్నారు.

**గడ్డు కాలమేనా :** ఇపుడున్న పరిస్థితుల ను చూసుకుంటే ప్రాంతీయ పార్టీల మనుగడ పూర్తిగా ప్రశ్నార్ధకమే కాదు గడ్డు కాలం దాపురించింది అని కూడా చెప్పక తప్పదని విశ్లేషణలు ఉన్నాయి. స్థానిక అంశాలను ప్రభావితం చేస్తూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పుట్టుకొచ్చిన ప్రాంతీయ పార్టీలు ఎందుకు దెబ్బ తింటున్నాయన్నది కూడా సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది అని అంటున్నారు. దానికి అనేక రాజకీయ సామాజిక ఆర్ధిక కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల పట్ల కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు చూపిస్తున్న వివక్ష కారణంగా అవి ఇబ్బందుల్లో పడుతున్నాయి. అధికారంలో ఉంటూ కూడా తన సొంత రాష్ట్రాలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసంతృప్తిని మూటకట్టుకుంటున్నాయి. ఫలితంగా ఎన్నికల్లో దెబ్బ తింటున్నాయని అంటున్నారు. ప్రాంతీయ పార్టీలను గెలిపిస్తున్న జనాలకు ఎన్నో అంచనాలు ఉన్నాయి. వాటిని అవి తమ పాలన ద్వారా అందుకోలేకపోతున్నాయని అంటున్నారు. ఇక కేంద్రంలోని పార్టీలు గతంలో మాదిరిగా ఉదారంగా ఉండడం లేదు, తమ పర అన్న తేడా చూపిస్తున్నాయి. తమ ప్రభుత్వమే రాష్ట్రాలలో ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ సారధుల ఆశలు పట్టుదల మధ్యన ప్రాంతీయ పార్టీలు రాజకీయ వ్యూహం లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. అంతే కాదు కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఈడీ, సీబీఐ, ఐటీ వంటి వాటిని ముందు పెట్టి చేయించే దాడుల వల్ల కూడా ప్రాంతీయ పార్టీల అధినాయకత్వాలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నాయని అంటున్నారు. ఇక ప్రాంతీయ పార్టీల ఆర్ధిక మూలాలు సైతం దెబ్బ తింటున్నాయి.

**కుటుంబ పాలన సాగుతోంది :** ప్రాంతీయ పార్టీలు అంటేనే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మాదిరిగా వారసత్వం ఉంటోంది. ఒక విధంగా కుటుంబ పాలన సాగుతోంది. ఇది పార్టీలోని ఇతర నాయకూల్ని ఎదగనీయడం లేదు, దాంతో అసంతృప్తులు ప్రాంతీయ పార్టీలలో చెలరేగి వాటి క్షీణతకు మరో కారణంగా మారుతున్నాయి. అవినీతి కూడా విచ్చలవిడిగా పెరిగిపోవడం నేనే రాజు నేనే మంత్రి అన్న వైఖరితో ప్రాంతీయ పార్టీలు రాజ్యం చేయడం వల్ల కూడా వాటి మనుగడ ఇబ్బందుల్లో పడుతోంది అని అంటున్నారు.

## గిరిగెట్ల గ్రామపంచాయతీ పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా శివ బాధ్యతల స్వీకరణ

తుగ్గలి: మండల పరిధిలోని గల గిరిగెట్ల గ్రామపంచాయతీ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా(పిడిఓ) శివ బాధ్యతలు స్వీకరించారు.కొద్ది రోజుల క్రితం గిరిగెట్ల గ్రామపంచాయతీ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్ పదోన్నతి పై బదిలీ కావడంతో,రాతన పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శివ ను గిరిగెట్ల గ్రామపంచాయతీ పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలను మండల స్థాయి అధికారులు అప్పగించారు.ఈ సందర్భంగా గ్రామ సచివాలయం నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిడిఓ శివను గ్రామ ప్రజలు శాలువా మరియు పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.గ్రామ పంచాయితీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని గ్రామ ప్రజలు తెలియజేశారు. అనంతరం పిడిఓ శివ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో గిరిగెట్ల గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.అర్హత కలిగిన వారం దరికీ ప్రభుత్వ పథకాలను అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటేష్,భీమలింగ, రంగస్వామి, మల్లికార్జున,బలరాముడు,రవి తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భర్త పైశాచికత్వం..

**– భార్యను గొలుసుతో స్తంభానికి కట్టేసిన వైనం**

భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భర్తే కాలయముడై భార్యను 24 గంటల పాటు నరకయాతనకు గురిచేశాడు. మెడకు ఇనుప గొలుసు బిగించి, స్తంభానికి కట్టి, వేడి రాడ్‌తో వాతలు పెట్టి తన పైశాచికత్వాన్ని చాటుకున్నాడు. అయితే, ఆ నరకం నుంచి అసామాన్య ధైర్యంతో తప్పించుకున్న ఆ మహిళ, మెడలో గొలుసుతోనే 6 కిలోమీటర్లు నడిచి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, తనను బంధించిన గొలుసునే భర్త అకృత్యాలకు సాక్ష్యంగా మార్చింది.బాధితురాలు మంగీబాయి తన్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 10వ తేదీ సాయంత్రం ఆమె భర్త మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. రాత్రి భోజనం తర్వాత ఆమెను దూషించడం ప్రారంభించాడు. ఆమె ఎదురు తిరగడంతో కర్రతో విచక్షణారహితంగా దాడి చేశాడు. దెబ్బలు తాళలేక, పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు మంగీబాయి రాత్రికి రాత్రే ఇంటి నుంచి బయటకు వెళ్లింది.కిల్చిపూర్ పోలీస్ స్టేషన్‌కు నడిచి వెళ్తుండగా, మార్గమధ్యంలో ఓ ఆలయం వద్ద భర్త ఆమెను అడ్డగించి, మళ్లీ దాడి చేసి బలవంతంగా గ్రామానికి తీసుకెళ్లాడు. ఇంటికి తీసుకొచ్చాక అతని రాక్షసత్వం మరింత పెరిగింది. “ఇప్పుడెలా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నాపై ఫిర్యాదు చేస్తావో చూస్తా” అంటూ ఆమె మెడకు ఇనుప గొలుసు చుట్టి, దానికి తాళం వేసి ఇంటిలోని ఓ స్తంభానికి కట్టేశాడు.అంతటితో ఆగకుండా గ్యాస్ స్టవ్‌పై ఇనుప రాడ్‌ను వేడి చేసి ఆమె నడుము, తుంటి, కుడి తొడపై వాతలు పెట్టాడు. ఆమె నొప్పితో ఎంత అరిచినా ఎవరూ సహాయానికి రాలేదు. దాదాపు 24 గంటల పాటు ఆమెను ఆ గదిలోనే బంధించాడు. ఈ సమయంలో పోలీసుల వద్దకు వెళ్లకుండా ఆమెపై ఒత్తిడి తెచ్చేందుకు గ్రామస్థులతో పంచాయితీ పెట్టేందుకు ప్రయత్నించాడు. భర్త హింసను భరించలేక, ఆమె తప్పించుకోవడానికి అంగీకరించినట్లు నటించింది.భర్త పంచాయితీ కోసం గ్రామస్థులను పిలవడానికి బయటకు వెళ్లినప్పుడు, మంగీబాయికి ఒంటరిగా ఉండే అవకాశం దొరికింది. అక్కడ కనిపించిన ఒక రాయిని తీసుకుని గొలుసుకు వేసిన తాళాన్ని పగలగొట్టి అక్కడి నుంచి తప్పించుకుంది. చిమ్మచీకటిలో మెడకు వేలాడుతున్న గొలుసు, తాళంతోనే ఆమె కిల్చిపూర్ వైపు నడక ప్రారంభించింది. ముళ్ల కంపలు, రాళ్ల దారిలో నడుస్తుండగా ఆమె పాదాలకు తీవ్ర గాయాలయ్యాయి. దారిలో ఆమెను చూసిన కొందరు మానసిక అనారోగ్యంతో ఉందని భావించారు. కానీ, ఒక వ్యక్తి మాత్రం ఆమె పరిస్థితిని గమనించి తినడానికి కొంత ఆహారం ఇచ్చాడు.రాత్రి 10 గంటల సమయంలో మంగీబాయి కిల్చిపూర్ పోలీస్ స్టేషన్‌లోకి అడుగుపెట్టినప్పుడు, అక్కడి సిబ్బంది సైతంగ్భ్రాంతికి గురయ్యారు. మెడలో ఇనుప గొలుసు, శరీరంపై కాలిన గాయాలతో కనిపించిన ఆమె, జరిగిన దారుణాన్ని వివరిస్తూ కన్నీరుమున్నీరైంది. పోలీసులు వెంటనే గొలుసును తొలగించి, ఆమెను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా కిల్చిపూర్ ఎస్‌హెచ్‌ఓ కమల్ సింగ్ గెహ్లోట్ నేతృత్వంలో కేసు నమోదు చేసి, నిందితుడైన భర్తను అరెస్ట్ చేశారు. ఏ గొలుసుతో అయితే ఆమెను బంధించి నోరు నొక్కాలని చూశాడో, అదే గొలుసు అతని దుర్మార్గానికి బలమైన సాక్ష్యంగా నిలిచింది.

## రెండేళ్లలో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ రంగాల్లో అపూర్వ ప్రగతి

**సంక్షేమం నుంచి సాధికారత వైపు – భద్రత నుంచి సమగ్ర అభివృద్ధి దిశగా ముందడు**

**రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



అమరావతి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ రంగాలను అత్యున్నత ప్రాధాన్యతా రంగాలుగా గుర్తించి గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేని స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సంక్షేమం అనేది కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదని, ప్రతి మహిళకు భద్రత, ప్రతి చిన్నారికి పోషకాహారం, ప్రతి గిరిజన కుటుంబానికి అభివృద్ధి అవకాశాలు, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి బలహీన వర్గానికి గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు.

**సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

గత రెండు సంవత్సరాల కాలంలో మహిళా, శిశు మరియు గిరిజన సంక్షేమ శాఖలు అమలు చేసిన కార్యక్రమాలు లక్షలాది మంది జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు చేరేలా, మహిళలు భయరహితంగా జీవించేలా, పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేలా, గిరిజనులు గౌరవప్రదమైన జీవనం గడిపేలా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆమె స్పష్టం చేశారు. సంక్షేమాన్ని సాధికారతగా, అభివృద్ధిని సామాజిక న్యాయంగా, ప్రభుత్వాన్ని ప్రజల జీవితాల్లో విశ్వసనీయ భాగస్వామిగా నిలబెట్టడవే మా లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు.మహిళా, శిశు సంక్షేమ రంగంలో సమగ్ర సంస్కరణలు?

రాష్ట్రవ్యాప్తంగా 56,746 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమగ్ర పోషణ, ఆరోగ్య సేవలు, పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్నామని మంత్రి తెలిపారు. దాదాపు 20 లక్షల మంది లబ్ధిదారులు ఈ సేవలను పొందుతున్నారని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా పోషకాహార సరఫరా కొనసాగించడంతో పాటు అంగన్‌వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టామని చెప్పారు. అంగన్‌వాడీ సేవలను గ్రామ స్థాయిలో మరింత సమర్థవంతంగా అందించేందుకు 5,389 మంది అంగన్‌వాడీ టీచర్ల నియామకం, 5,287 మంది ఆయాల నియామకం ద్వారా మొత్తం 11 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా సేవల నాణ్యత పెరగడంతో పాటు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు విస్తరించాయని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ?

అంగన్‌వాడీ కేంద్రాలను కేవలం పోషకాహార పంపిణీ కేంద్రాలుగానే కాకుండా, చిన్నారుల సమగ్ర అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు.

సుమారు రూ.100 కోట్ల వ్యయంతో 10,000 అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీటి సదుపాయాలు, ఆర్.ఓ. ప్లాంట్లు, భవన మరమ్మతులు, పారిశుద్ధ్య సదుపాయాలు, వంట సామగ్రి, పచ్చదనం పెంపు కార్యక్రమాలు అమలు చేసినట్లు వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు దశలవారీగా ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ చేపట్టామని, దీనివల్ల ఇంధన పొదుపు, పరిశుభ్రత, సమర్థవంతమైన వంట ప్రక్రియ సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

సాంకేతికతతో అంగన్‌వాడీ సేవలకు నూతన రూపం?

డిజిటల్ పరిపాలనను గ్రామ స్థాయికి తీసుకెళ్లే క్రమంలో రూ.72 కోట్ల వ్యయంతో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలకు ఆధునిక 5ఉ స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ స్మార్ట్‌ఫోన్ల ద్వారా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పోషకాహార పంపిణీ, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమాచారం, హాజరు నమోదు, ప్రభుత్వ పథకాల అమలు రియల్ టైమ్‌లో పర్యవేక్షించబడుతోందని వివరించారు.మహిళల భద్రతకు సమగ్ర రక్షణ వ్యవస్థ?మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

## అరకులోయ లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల సంబరాలు

అరకులోయ : ఏపీలో కూటమి (టిడిపి జనసేన బిజెపి) ప్రభుత్వంఏర్పడి రెండేళ్లపూర్తి సందర్భంగా విజయోత్సవ సభ సంక్షేమ అభివృద్ధి ర్యాలీ సంబరాలు అరకులోయ అంబరాన్ని అంటాయి. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో సంబరాలు అత్యంత వేడుకగా నిర్వహించారు.పాడేరు పట్టణంలో భారీ ర్యాలీ అనంతరం టిటిడి కళ్యాణపులోని విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరకు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మోజూరు తేజోవతి బిజెపి పార్లమెంట్ అధ్యక్షులు శాంతకుమారి.జనసేన ఇన్చార్జి చిరంజీవి తెలుగుదేశంపార్టీ అరకు పార్లమెంట్ కోశాధికారి మాజీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వంతల నాగేశ్వరరావు,ఆరు మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నాయకులు ముఖ్యమైన నాయకులు బూత్ ఇన్చార్జి క్లస్టర్ ఇన్చార్జి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు వక్ఫ్ బోర్డు భరోసా

విజయవాడ : మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తుకు వక్ఫ్ బోర్డు భరోసా ఇస్తుందని ఆ శాఖ సంక్షేమ, న్యాయ, వక్ఫ్, ఉర్దూ అకాడమి శాఖల మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తాలిమ్- ఏ - హునర్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన 250 మంది విద్యార్థులకు కాలేజ్ అలాట్‌మెంట్ సర్టిఫికెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. మైనార్టీ విద్యార్థులకు రూ. 6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య అందిస్తున్నట్లు తెలిపారు.250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందారని మంత్రి ఫరూక్ చెప్పారు. బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం అని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనాలో ముస్లిం విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యా వికాసమే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు. పేదరికంలో ఉన్న మైనార్టీ ఆడపిల్లలు, విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్కూల్ డ్రాపౌట్ కాకుండా ఉండేందుకు వక్ఫ్ బోర్డు తన సొంత వనరుల ద్వారా దాదాపు రూ.5 కోట్ల ఖర్చుతో విద్యార్థులను చదివించేందుకు ముందుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. 10వ తరగతిలో 450 మార్కులకు తగ్గకుండా అర్హత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఉచిత రెసిడెన్షియల్ విద్య కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు మంత్రి ఫరూక్ చెప్పారు.

## యోగాతోనే ఆరోగ్యభాగ్యం

కొత్తపట్నం : నిత్యం యోగా సాధన చేయటం ద్వారా ఆరోగ్య భాగ్యం కలుగుతుందని కలెక్టర్ రాజాబాబు చెప్పారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా సాధనలో భాగంగా కొత్తపట్నం పల్లెపాలెం సముద్రతీరంలో జరిగిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయకుమార్, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి శ్రీనివాసరావు, టూరిజం బోర్డు చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో పుట్టి ప్రపంచవ్యాప్తంగా గొప్ప కళగా యోగా గుర్తింపు పొందిందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని స్థాపించేందుకు ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. బాలాజీ మాట్లాడుతూ అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో యోగ సాధన అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఆరోగ్య, సంతోష, సంపన్నవంతమైన రాష్ట్ర ఆవిష్కరణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రవికుమార్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ భీమ్‌నాథ్, జిల్లా అధికారులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగం ఉన్న

## టాప్-5 దేశాలు ఇవే

హైదరాబాద్ : ఒక దేశ ఆర్థిక వ్యవస్థను, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను అంచనా వేయడానికి నిరుద్యోగిత రేటు అత్యంత కీలకమైన సూచికగా పనిచేస్తుంది. ఉపాధి అవకాశాలు కరువై.. యువత ఉద్యోగాల కోసం అలమటించే పరిస్థితి ఏ దేశానికైనా పెద్ద శాపంగా మారుతుంది. ఇటీవల విడుదలైన అంతర్జాతీయ రిపోర్టుల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలు, రాజకీయ అనిశ్చితి, అంతర్గత కలహాల కారణంగా భారీ స్థాయిలో నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో కొన్ని దేశాల నిరుద్యోగిత రేటు చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. ప్రపంచ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు భారత్ లేదా చైనాలో నిరుద్యోగిత రేటు టాప్ ప్లేస్ లో ఉంటుందని భావిస్తాం.. కానీ అందుకు భిన్నంగా అత్యధిక నిరుద్యోగంతో తల్లడిల్లుతున్న దేశంగా ఆఫ్రికా ఖండంలోని సుడాన్ నం.1గా రికార్డులకెక్కింది. ఇక్కడ నిరుద్యోగిత రేటు ఊహించని విధంగా దాదాపు 62.1 శాతంగా నమోదైంది. అంటే ఆ దేశంలో సగానికి పైగా జనాభాకు ఎలాంటి ఉపాధి మార్గాలు లేవు. గత కొన్ని సంవత్సరాలుగా సుడాన్‌లో కొనసాగుతున్న అంతర్గత సైనిక యుద్ధాలు, తీవ్రమైన ద్రవ్యోల్బణం, రాజకీయ అస్థిరత , ఆర్థిక వనరుల కొరత అక్కడి ప్రజలను ఘోరమైన పేదరికంలోకి నెట్టేశాయి. పారిశ్రామిక రంగాలు పూర్తిగా దెబ్బతినడంతో యువతకు ఉద్యోగాలు దొరకడం గగనంగా మారింది. ఈ సంచలన జాబితాలో సుడాన్ తర్వాత రెండో స్థానంలో నిలిచింది ఆఫ్రికా ఖండంలోని మరో దేశమైన దక్షిణాఫ్రికా. అభివృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందినా ఇక్కడ నిరుద్యోగిత రేటు దాదాపు 32.9 శాతంగా ఉంది. దేశంలో ఉన్న నల్లజాతీయులు- శ్వేతజాతీయుల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలు... నైపుణ్యాల కొరత .. ప్రభుత్వ విధానాల లోపాల కారణంగా ఇక్కడ మూడో వంతు జనాభా నిరుద్యోగులుగా మిగిలిపోయారు. దీని తర్వాత స్థానంలో జార్జియా దేశం దాదాపు 18.3 శాతం నిరుద్యోగిత రేటుతో కొనసాగుతోంది. ఉపాధి లేని దేశాల టాప్-5 జాబితాలో తర్వాతి స్థానాల్లో ఉత్తర ఆఫ్రికాకు చెందిన అల్జీరియా దాదాపు 12.5 శాతం నిరుద్యోగితతో.. అలాగే ఐరోపా సరిహద్దుల్లో ఉండే టర్కీ దాదాపు 10.1 శాతం నిరుద్యోగిత రేటుతో నిలిచాయి. ప్రపంచ దేశాలు 20శాతం చమురు, గ్యాస్ కోసం హర్మూజ్ జలసంధిపై ఆధారపడటం ఎంత ముప్పుగా మారిందో.. అదే విధంగా అల్జీరియా కూడా ఆదాయం కోసం చమురు-గ్యాస్ పై ఆధారపడటం ఆ దేశానికి అంతకంటే పెద్ద ముప్పుగా మారింది. కేవలం ఈ రెండు రంగాల పైనే ఆర్థిక వ్యవస్థ డిపెండ్ అవ్వడం శాపంగా మారింది. వేరే ఏ రంగంలోను వారికి ఆదాయం లేదు. అలాగే టర్కీలో ద్రవ్యోల్బణం ప్రమాదకర స్థాయికి చేరుకోవడం .. కరెన్సీ విలువ పడిపోవడం కూడా నిరుద్యోగాన్ని పెంచి పోషించింది.

మొత్తంగా చూస్తే.. ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగితను ఎదుర్కొంటున్న సుడాన్, దక్షిణాఫ్రికా, జార్జియా, అల్జీరియా, టర్కీ దేశాలు టాప్ 5లో ఉన్నాయి. ఈ పరిస్థితి అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ప్రపంచ దేశాలు సాంకేతికంగా, ఆర్థికంగా దూసుకుపోతుంటే.. మరోవైపు ఈ దేశాలు కనీస ఉపాధి కల్పించక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి.



## జక్కాపూర్ గ్రామంలో "మన పోలీస్ - మన ఊరు" కార్యక్రమం.

సిద్దిపేట ప్రజాకలం జూన్ 16.

సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మన పోలీస్ -- మన ఊరు" కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ మంగళవారం చిన్నకోడూరు మండలంలోని జక్కాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించారు. ట్రాఫిక్, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన చిత్రాలను పరిశీలించి వాటిని రూపొందించిన పోలీసు కానిస్టేబుల్‌ను అభినందించారు. మహిళలకు నిర్వహించిన అవగాహన రంగవల్లుల పోటీలు, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సందర్శించి వృద్ధులకు కళ్లద్దాలు, చేతికర్రలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అందజేశారు. యువతకు, పోలీసు జట్టుకు మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను ప్రారంభించిన సీపీ, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని సూచించారు. గ్రామాల్లో ఐక్యత, ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీ రవీందర్, సీఐ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రమోహన్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాలలో విద్యుత్ సమస్యలపై ఏఈ చక్రపాణి కి వినతి పత్రం అందజేసిన బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎర్ర పాండు



మహేశ్వరం, జూన్ 16, (ప్రజా కలం)

బిజెపి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎర్ర పాండు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు ఉన్న కరెంటు సమస్యలు ఈ మధ్యకాలంలో వచ్చిన గాలి వానల వల్ల కొన్ని స్తంభాలు వంగడం జరిగింది. అలాగే కరెంటు తీగలు కిందకు వేలాడుతూ ఉన్నాయి అలా ఉండడం వల్ల రైతులు భూమి దున్ను కోవడానికి చాలా ఇబ్బందిగా మారింది అలా దున్నే సమయంలో కొన్నిచోట్ల కరెంటు తీగలకు కట్టే సపోర్టుగా ఉంచి దున్నుతున్నారు మరి కొన్ని చోట్ల తాత్కాలికంగా కట్టెలతో సపోర్టుగా పట్టుకొని దున్నించుకుంటున్నారు. ఆ కరెంటు వైరు జారడం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి అలాగే రైతులు పశువులని మేపడానికి పొలాలకు తీసుకుని వెళ్తే అక్కడ వైరు తాకి ప్రమాదం జరిగి పశువులకు ప్రాణహాని జరిగే ప్రమాదం ఉంది కనుక అలా ఉండే వైర్లను స్తంభాలను వెంటనే బాగు చేయగలరని తెలియజేయడం జరిగింది. రైతు బోరు మోటార్లకు విడుదల చేసే కరెంటు చాలా తక్కువ వోల్టేజ్ రావడం వల్ల చాలా చోట్ల మోటార్లు కాలిపోతున్నాయని అలా కాడిపోవడం వల్ల రైతులకు చాలా ధన నష్టం జరుగుతుంది కనుక పై విషయాలపై వెంటనే స్పందించాలని మహేశ్వరం కరెంటు ఏఈ చక్రపాణి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదిష్, మాజీ సర్పంచ్ ఆయిల్ల యాదయ్య గౌడ్, సుదర్శన్ యాదవ్, దయితారం శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కొత్తగూడెం సాంబయ్య, బిజెపి మండల అధికార ప్రతినిధి గుత్తి రాజు మదలాపురం నరసింహ, మంత్రి కరుణాకర్, కిసాన్ అలాగే మండల కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శిలు దేవేందర్, గుర్రంపల్లి మల్లేష్, కిసాన్ మోటర్ సభ్యులు కేతావత్ సూర్య నాయక్, అలాగే జైతారం రవీందర్ రెడ్డి, అలాగే తలారి రమేష్, మాధారమోని శేఖర్, గుత్తి మల్లేష్, బిజెపి నాయకులు పైన తెలిపిన వారందరూ మహేశ్వరం కరెంటు ఏ ఈ ని కలవడం వల్ల వారు స్పందించి వెంటనే పనులను మొదలుపెట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తామని మాట ఇవ్వడం జరిగింది.

## ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై కఠిన చర్యలు

### ఇప్పటికే ఏడు కేసులు నమోదు చేసిన రవాణా శాఖ

### గజ్వేల్ ఎంవీఐ మోహన్ హెచ్చరిక






గజ్వేల్:16 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

పాఠశాల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు అన్ని భద్రతా ప్రమాణాలను కలిగి ఉండాలని గజ్వేల్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) మోహన్ అన్నారు.

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో రవాణా శాఖ మంత్రి, రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాల బస్సులను ప్రత్యేకంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.మంగళవారం రెండు రోజులుగా కొనసాగుతున్న తనిఖీల్లో భాగంగా సిద్దిపేట జిల్లాలో ఇప్పటివరకు ఏడు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. పాఠశాల యాజమాన్యాలు తమ బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.అదేవిధంగా ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్,అగ్నిమాపక యంత్రాలు,అత్యవసర భద్రతా పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. స్కూల్ బస్సుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, సరైన పత్రాలు,ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని వాహనాలను సీజ్ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎంవీఐ మోహన్ హెచ్చరించారు.



## తిరుమల శ్రీవారి సన్నిధిలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి ప్రతినిధి జూన్ 16(ప్రజా కలం):

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామివారి శేషవస్త్రాలు కప్పి, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## నిజాయితీతో 16 తులాల బంగారం పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్ జాన్

మల్కాజిగిరి,జూన్16(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో 16 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగ్ ను గుర్తించి పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్ జాన్ ను మల్కాజిగిరి



పోలీసులు అభినందించారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కాజిగిరి రైల్వే స్టేషన్లో 16 తులాల బంగారం ఉన్న బ్యాగ్ ను దమ్మాయిగూడ కు చెందిన సంఘం సురి బాబు మరచిపోయి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు సీసీటీవీ పరిశీలించడంతో జాన్ అనే ఆటో డ్రైవర్ ఆ బ్యాగును గుర్తించి భద్రంగా ఉంచినట్లు తెలుసుకున్నారు.అతని తన నిజాయితీతో ఆ బ్యాగును మల్కాజిగిరి పోలీసులకు అప్పగించారని పోలీసులు వేగవంతంగా చర్యలు చేపట్టడంతో ఆటో డ్రైవర్ జాన్ వారి తండ్రి ఆభరణాలు ఉన్న బ్యాగును పోలీసులకు అందించి నిజాయితీని చాటుకోవడంతో మల్కాజిగిరి పోలీసులు సిఐ సత్యనారాయణ,డి ఐ సిహెచ్ శ్రీను,పోలీస్ సిబ్బంది వారిని అభినందిచి, సన్మానించారు.

### కంటోన్మెంట్లో రూ. 800 కోట్ల విలువైన

## 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలి

### జిల్లా కలెక్టర్ను కోరిన బీఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్ : హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలని బీఆర్ఎస్ నేతలు కలిసారు. కంటోన్మెంట్ తిరుమలగిరి మండలం తొకట్ట సర్వే నంబర్ 157/1లో ఉన్న 8 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ మాట్లాడుతూ ఈ భూమి చారిత్రాత్మకంగా "పోరంబోకు సర్కారీ" ప్రభుత్వ భూమిగా గుర్తించబడిందని, 1955 నుండి ఉన్న రికార్డులు, 1975-76 భూ ఆక్రమణ చట్టం కింద జరిగిన చర్యలు, అలాగే పలు న్యాయపరమైన విచారణలు ప్రభుత్వ హక్కులను నిరంతరం సమర్థించాయని వెల్లడించారు.ఎనిమిది ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించబడింది మరియు దశాబ్దాలుగా న్యాయపరమైన, పరిపాలనా ప్రక్రియలకు లోబడి ఉంది. ఈ భూమిపై ప్రైవేట్ వ్యక్తుల హక్కుల వాదనలను కోర్టులు మరియు రెవెన్యూ అధికారులు పలుమార్లు తిరస్కరించారు. 2025లో కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గణేష్ మరియు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇదే భూమిలో 6000 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించారు. అయితే ప్రస్తుతం ఈ భూమి ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లినట్లు, చుట్టూ ప్రహరీ నిర్మించబడినట్లు సమాచారం రావడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. దాదాపు రూ.800 కోట్ల విలువైన ప్రజా ఆస్తి, ప్రభుత్వ హక్కులు పదేపదే గుర్తించబడినప్పటికీ, ఎలా ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లింది. భూమి హక్కులు, సరిహద్దులు, స్వాధీనం మరియు ప్రస్తుత స్థితిపై తక్షణ విచారణ చేపట్టాలి. రెవెన్యూ, సర్వే మరియు న్యాయపరమైన చారిత్రక రికార్డులను పరిశీలించాలి. రెవెన్యూ, సర్వే మరియు న్యాయ శాఖలతో సంయుక్త ధృవీకరణ నిర్వహించాలని కలెక్టర్ను క్రిషాంక్ కోరారు.

# విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్తు

**- విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలి**
**- గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్**



మహేశ్వరం, జూన్ 16,(ప్రజా కలం)

విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట మన పిల్లలకు భవిష్యత్ కు బడి నేర్చుకోవడానికి అనువైన వాతావరణం పిల్లలకు ప్రేమగా జాగ్రత్తగా చూసుకునే టీచర్లు ఆయమ్మ ఆటపాటలతో రకరకాల ఆట వస్తువులు కథలు పాటలు సాంస్కృతి ప్రభుత్వం నుండి చదువుకోడానికి రాయడానికి యూనిఫాంలో ఆట వస్తువులు మంచి నాణ్యమైన భోజనం అందియాలని ప్రత్యేకత శ్రద్ధగా పిల్లలకు చూసుకోవాలని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు. ప్రభుత్వం నుండి ఏం అవసరం ఉన్నా దగ్గర ఉండి తీస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంగన్వాడి టీచర్స్ ఆయమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, వార్డ్ మెంబర్స్ ఎం మోహన్,ఎం రవి, ఎం ధర్మ, ఎం గోపి, ఏం శ్రీనివాస్, సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్ అనిత,స్కూల్ టీచర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుండి పోటీ చేయనన్న జగ్గారెడ్డి.

**సంగారెడ్డిలో పోటీపై మరోసారి స్పష్టతనిచ్చిన టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**తన భార్య నిర్మల పోటీ చేస్తారని మరోసారి స్పష్టం చేశారు.**



సంగారెడ్డి ప్రతినిధి జూన్ 16( ప్రజా కలం):
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయడం లేదన్న జగ్గారెడ్డి తన భార్య నిర్మలనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తుందని జగ్గారెడ్డి వెల్లడించారు. వందకి నూటొక్క శాతం తన భార్యే సంగారెడ్డి నుంచి పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. 0.1 శాతం కూడా సంగారెడ్డి నుంచి పోటీ చేసే అవకాశం లేదని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# తుక్కుగూడలో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా విద్యుత్ అంతరాయం

**మహేశ్వరం ఏ ఈ చక్రపాణి**

మహేశ్వరం, జూన్ 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ లో బుధవారం నాడు విద్యుత్ లైన్లలో చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1వరకు తుక్కుగూడ పట్టణం, నార్త్ స్టార్స్ విల్లాస్, చల్లా ఏలీట్ అపార్ట్మెంట్స్, ప్రొమాక్ అపార్ట్మెంట్స్, స్క్వయర్ అవాస్, లక్ష్మణ్ రిద్విక్ విల్లాస్ అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం వరకు బాసగూడ, కె ఎల్ ఆర్ వెంచర్, ఇస్సారా విల్లాస్, ఫ్యూచర్ ట్రెండ్స్ విల్లాస్ లలో విద్యుత్ అంతరాయం ఉంటుంది.కావున వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏ ఈ చక్రపాణి తెలిపారు.

# అతివేగం బలి తీసుకున్న ఇద్దరు..

# వర్గల్ కమాన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

గజ్వేల్ నియోజకవర్గం:16 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరారం గ్రామం వద్ద వర్గల్ కమాన్ సమీపంలో మంగళవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా,పలువురు గాయపడ్డారు.పోలీసుల వివరాల ప్రకారం, సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు (టీఎస్35టీ 7612) డ్రైవర్ కట్కూరి అశోక్ (40), బదన్కల్ గ్రామం, ముస్తాబాద్ మండలం నివాసి, వాహనాన్ని అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ తన ముందుగా వెళ్తున్న ఆటోను





ఢీకొట్టాడు. ఈ ఢీకొట్టడంతో ఆటో అదుపు తప్పి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న కాయితి సత్తయ్య (42), క్షీరసాగర్ గ్రామం,ములుగు మండలానికి చెందిన వ్యక్తిని ఢీకొట్టింది. అనంతరం ఆటో పల్టీలు కొడుతూ ముందుకు వెళ్లగా,కారు కూడా పల్టీలు కొడుతూ వచ్చి ఆటో వెనుక భాగంపై పడింది. ఈ ప్రమాదంలో పాదచారి కాయితి సత్తయ్యతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న కొరిమి లక్ష్మి (45) అక్కడికక్కడే మృతి చెందారు. ఆటో డ్రైవర్ కొరిమి శ్రీనివాస్ మరియు ఆయన కుమార్తె గాయపడగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ కొరిమి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ కట్కూరి అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గజ్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రవి రాజు తెలిపారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ కరుణాకర్



గజ్వేల్ :16 జూన్ 2026 (ప్రజా కలం ప్రతినిధి )

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచ్ మల్కాగాళ్ల కరుణాకర్ కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ, గ్రామంలోని అంగన్‌వాడీ చిన్నారుల సంక్షేమం తమ బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ తరపున ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. చిన్నారులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు వారి ఆరోగ్యం,పరిశుభ్రత, పోషకాహారంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు గ్రామపంచాయతీ నిరంతరం చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. చిన్నారులకు బట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ కరుణాకర్ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచకొండ నర్సింలు,పంచాయతీ కార్యదర్శి భాను,అంగన్‌వాడీ టీచర్లు రజిని,పద్మ, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా హబ్ భూమిని క్రీడాకారులకు కేటాయించాలి

**ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించిన క్రీడాకారులు**

**గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సహకరించాలి: ఎన్‌సీ సంతోష్**



గజ్వేల్:16జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిద్ధిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌సీ సంతోష్ కోరారు. మంగళవారం గజ్వేల్‌లో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారుల ఆధ్వర్యంలో ఆర్డీవో చంద్రకళకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌సీ సంతోష్ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్‌లో క్రీడాకారుల కోసం సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రీడా హబ్ ఏర్పాటు కోసం కేటాయించిందన్నారు. సర్వే నంబర్ 560/16లో ఉన్న ఈ భూమిని యువజన,క్రీడల శాఖ పేరిట రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసే ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ప్రతిపాదించిన క్రీడా హబ్‌ను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. క్రీడా హబ్ ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ,సౌకర్యాలు లభిస్తాయని, రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతిభ కనబరిచే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హరిచంద్ర ప్రసాద్, శివ, రాజు, కనకయ్య,ఇలియాస్,స్వామి తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

**పెండింగ్ వేతనాల విడుదల, ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్**



గజ్వేల్:16 జూన్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో మంగళవారం ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ సిబ్బంది, అలాగే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే బాధ్యతతో విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖకు ఎలాంటి చెడ్డపేరు రాకుండా అహర్నిశలు శ్రమిస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మూడు నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, అలాగే రాజు, దేవేందర్, సుధాకర్, కమలాకర్, రంగారెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, రాజు తదితర నాయకులు మరియు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు."మూడు నెలలుగా వేతనాలు అందకపోయినా ప్రజా సేవలో రాజీ పడకుండా విధులు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి" అని ఉద్యోగులు పేర్కొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రే హోం మంత్రి గా ఉన్న పోలీసులకు రక్షణ లేదు

**-బి ఆర్ఎస్ నాయకుడు చెవుల బాలయ్య**

ప్రజా కలం ప్రతినిధి జూన్ 16 మెదక్ జిల్లా రేగోడు తెలంగాణ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం మంత్రిగా ఉన్న పోలీసులకు రక్షణ లేకుండా పోయిందని బి ఆర్ ఎస్ నాయకులు చెవుల బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలతో చీవట్లకి అంకితం అయిపోతున్నారని అన్నారు. హైదరాబాదులో కారునిన్న జరిగిన సంఘటన లో ఉద్యోగి రాంగ్ రూట్లో బంజారాహిల్స్ వెళుతున్న సమయంలో అక్కడ పనిచేస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రాంగ్ రూట్లో వస్తున్నారని కారును ఆపి, రాంగ్ రూట్లో కారు నడపకూడదని చెప్పడంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ పై చెయ్యి చేసుకునేందుకు ప్రయత్నించాడు. అలాంటి వ్యక్తులపై కేసులతో పాటు జైలు శిక్ష పడే విధంగా పోలీసు అధికారులు చూడాలని హైదరాబాదులో పోలీసు వారి తనిఖీల్లో ఒక మహిళ పోలీసులపై కూడా దూరుసుగా ప్రవర్తించినరని అన్నారు. ప్రజలకు రక్షణగా ఉండే పోలీసులకు తెలంగాణ డిజిపి నేనున్నాను అంటూ భరోసా కల్పించి నేరం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# కష్టకాలంలో అండగా ఆదర్శ్

**-బీఆర్ఎస్ కుటుంబాలకు భరోసా.. ఆదర్శ్ రెడ్డి పరామర్శలు..**

**-అనారోగ్యం, విషాదంలో అండగా నిలిచిన పార్టీ ఇంచార్జ్..**

పటాన్‌చెరు, జూన్ 16 (ప్రజా కలం) ప్రతినిధి

కష్టకాలంలో పార్టీ నాయకులు కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవడమే తమ బాధ్యత అని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులను పరామర్శించడం ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన వారికి ధైర్యం చెప్పడం



ద్వారా పార్టీ శ్రేణులకు భరోసా కల్పించారు. బీఆర్ఎస్ కుటుంబాల సంక్షేమం పట్ల పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ గడ్డె నర్సింహ ఆరోగ్య పరిస్థితిని ఆదర్శ్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట్ గ్రామానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల ప్రమాదానికి గురైన బీఆర్ఎస్ నాయకుడు మహేష్ యాదవ్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిన్నారం వెంకటేష్ గౌడ్, జిన్నారం మాజీ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రాజేష్, కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, శివ, నరేందర్, నాగరాజు, శంకరప్ప, భీమారావు, శ్రీకాంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబం బీఆర్ఎస్ కుటుంబమేనని, వారికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడటం తమ బాధ్యత అని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు..

# ఓటర్ల జాబితా సవరణపై కాంగ్రెస్ బి ఎల్ ఏలకు ప్రత్యేక శిక్షణ

**ప్రతి అర్హత కలిగిన ఓటు పరిరక్షణే లక్ష్యం కాట శ్రీనివాస్ గౌడ్**

పటాన్ చేరు జూన్ 16 (ప్రజా కలం )ప్రతినిధి

పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని ఎస్‌వీఆర్ గార్డెన్స్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ) కోసం అవగాహన, శిక్షణ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కోఆర్డినేటర్ ప్రీతమ్, అసెంబ్లీ కోఆర్డినేటర్ దయాకర్, డీసీసీ అధ్యక్షురాలు మరియు టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రీతమ్ దయాకర్‌లు పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన బి ఎల్ ఏ లకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, విధివిధానాలు, బాధ్యతలపై సమగ్ర శిక్షణ అందించారు సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరుగా నమోదు కావడంతో పాటు వారి వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. అర్హులైన ఓటర్లు జాబితా నుంచి తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని బి ఎల్ ఏ లకు పిలుపునిచ్చారు.





## తప్పిపోయిన ఇద్దరు పిల్లల్ని తల్లిదండ్రులకు అప్పజెప్పిన ఆటో డ్రైవర్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) తప్పిపోయిన ఇద్దరు పిల్లల్ని తల్లిదండ్రులకు ఆటో డ్రైవర్ పోలీసుల ద్వారా అప్పజెప్పిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మంగళవారం ఉదయం 11 గంట ప్రాంతంలో జీడిమెట్ల పిఎస్ పరిధిలోని గాంధీనగర్ బస్ స్టాప్ ప్రాంతంలో బీహార్ కు సంబంధించిన ఇద్దరు మగ పిల్లలు అథర్ మరియు శివాన్స్ వారి తల్లిదండ్రుల నుంచి తప్పించుకొని తప్పిపోయి ఆ ఏరియాలో కనబడగా అటువైపునే వెళుతున్న ఆటో డ్రైవర్ శ్రీకాంత్ అనే వ్యక్తి వారిద్దరి పిల్లల్ని ఆదరించి వారిద్దరిని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగింది. తదుపరి జీడిమెట్ల పోలీస్ సిబ్బంది వారి వివరాల కోసం వారిద్దరి ఫోటోలను వివిధ గ్రూపులలో మరియు వివిధ వ్యక్తులతో సంప్రదింపు జరిపిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి అప్పజెప్పారు. ఆటో డ్రైవర్ శ్రీకాంత్ బాధ్యతగా వ్యవహరించి పిల్లలని వారి తల్లిదండ్రులకు అప్పగించేలా చేసినందుకు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ అతనికి శాలువా కప్పి సన్మానించారు.




### జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు

## కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు

### నూతన ఎస్ఐ మహేందర్ కుమార్‌కు సన్మానం...

మల్హర్, జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి...

వాట్సాప్ గ్రూపులో జర్నలిస్టుల వృత్తిని, వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్హర్ మండల జర్నలిస్టుల బృందం మంగళవారం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జర్నలిస్టులు పోలీసులకు ఆధారాలను అందజేశారు. అనంతరం, స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ మహేందర్ కుమార్ ను జర్నలిస్టుల బృందం శాలువాతో ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతల కుమార్ యాదవ్, వీరమనేని సంపత్ రావు, ముడితనపెల్లి ప్రభాకర్, చొప్పరి రాజయ్య, చొప్పరి రాజు, జల్లారపు ప్రసాద్, రావుల ఆంజనేయులు, మాడుగూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల-1 గనిలో పర్యావరణ అనుమతులపై తనిఖీ

### పనుల వివరాలను సమర్పించిన గని యాజమాన్యం, హాజరైన టీజీ జెన్‌కో అధికారులు...

మల్హర్, జూన్ 16 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచర్ల-1 ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని కేంద్ర పర్యావరణ,




శీతోష్ణస్థితి మార్పుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ అధికారి డాక్టర్ ఎం.టి. కరుప్పాయ్ రెండు రోజుల పాటు క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో పర్యావరణ అనుమతి నిబంధనల అమలు, గాలి, నీటి నాణ్యత, దుమ్ము నియంత్రణ, హరితహారం మరియు వ్యర్థాల నిర్వహణ చర్యలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గని యాజమాన్యం పునరావాస కార్యక్రమాలు, భూసార పరిరక్షణ, సామాజిక బాధ్యత పనుల వివరాలను అధికారికి సమర్పించింది. వివిధ ప్రాంతాలను సందర్శించిన అనంతరం ఆయన తన నివేదికను కేంద్ర మంత్రిత్వ శాఖకు సమర్పించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీజీ జెన్‌కో జనరల్ మేనేజర్ పి. మోహన్ రావు గారు, ఈఈ సివిల్ తౌఫీల్ అహ్మద్ మరియు గని యాజమాన్యం నుండి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ టి. శ్రీధర్, ప్రాజెక్ట్ హెడ్ ఎ. ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే ఎస్ ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కే సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి,

ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్ ఙ అభిషేక్, సర్వే డి.జి.యం ఎమ్ సర్వోత్తమ్ ఙ శేషావతారం, ప్రాజెక్ట్ ఇంజనీర్ కే. కిషన్, హెచ్ ఆర్ డి.జి.యం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోరాటం..

## -329 కాలనీకి అండగా శ్రీకాంత్. -లబ్ధిదారులకు న్యాయం హామీ..

పటాన్‌చెరు జూన్ 16 (ప్రజా కలం )ప్రతినిధి

ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ గ్రామం 329 సర్వే నంబర్ కాలనీలో గృహ నిర్మాణాలు, భూ హక్కులు, పట్టా ధ్రువపత్రాలకు సంబంధించిన వివాదాలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి రెవెన్యూ యంత్రాంగం చేపట్టిన అక్రమ కట్టడాల తొలగింపు చర్యల నేపథ్యంలో నిజమైన లబ్ధిదారుల ఇళ్లకూ నష్టం జరుగుతోందన్న ఆరోపణలతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితుల్లో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గడీల శ్రీకాంత్ గౌడ్ కాలనీని సందర్శించి బాధిత కుటుంబాలతో సమావేశమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కాలనీవాసులు తమ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, భూ హక్కులు, పట్టా ధ్రువపత్రాల అంశాలు ఇతర పరిపాలనా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా



విన్న శ్రీకాంత్ గౌడ్, వాటి పరిష్కారానికి అన్ని స్థాయిల్లో కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. గతంలో చిట్కుల్ గ్రామంలోని 329 సర్వే నంబర్‌లో పేదలకు పంపిణీ చేసిన పట్టా ధ్రువపత్రాలపై వివాదాలు, ఆరోపణలు తలెత్తిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ చర్యల్లో నిజమైన లబ్ధిదారుల ఇళ్లు కూడా కూల్చివేతకు గురవుతున్నాయని తెలుసుకున్న శ్రీకాంత్ గౌడ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన కుటుంబాల ఇళ్లను కూల్చివేయకుండా చర్యలు తీసుకునేలా సూచించారు.

అనంతరం మండల రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్‌తో చర్చించి 329 సర్వే నంబర్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు గృహ నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని, త్వరలోనే సానుకూల నిర్ణయం వచ్చేలా ప్రయత్నాలు కొనసాగిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇది చెరువా లేక డంపింగ్ యార్డా

## జిల్లెలగూడ చందన చెరువును సందర్శించిన మీర్ పేట్ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి

మహేశ్వరం,జూన్ 16,(ప్రజా కలం)

ఇది చెరువా లేక డంపింగ్ యార్డా అని మీర్ పేట్ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి అన్నారు.జి.హెచ్.యం.సి బడంగ్పేట్ సర్కిల్ 16 జిల్లెలగూడ చందన చెరువును సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా చెరువు చుట్టు ప్రక్కల కాలనీ వాసులు అక్కడికి వచ్చే మార్నింగ్ వాకర్స్ చేసిన విజ్ఞప్తి మేరకు సందర్శించి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల గురించి ఈ ఉదయం వెళ్ళి పరిశీలించి చెరువులో నుండి తీసిన గుర్రపు డెక్కను వాకింగ్ చేసే వాకర్స్ ట్రాక్ పైన గత నెల రోజుల క్రితం నుండి చేపడుతున్న పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్న చందంగా చెరువులో నుండి తీసి పక్కకు పోసి అలానే తరలించకుండా వదిలేయడం జరిగింది. ఇది గమనించి అక్కడ ధర్నా చేయడం జరిగింది.అధికారులు అలసత్వంతో,



సమన్వయలోపంతో మొద్దు నిద్ర పోతూ ప్రజల నుండి వసూలు చేస్తున్న అధిక ఇంటి పన్నులను ఎలాంటి జవాబుదారీతనం లేకుండా ప్రజలకు కలుగుతున్న ఇబ్బందిని ప్రశ్నించగా మాకేం పట్టనట్టుగా అధికారుల తీరు ఉంది అక్కడ జె.సి.బి పైన పనిచేసేటువంటి వారిని ప్రశ్నించగా గత 20రోజుల నుండి ఇక్కడ ఎలాంటి పనులు చేయటం లేదని వారు తెలియజేయడం జరిగింద. ఒక వారం రోజులలో ఇక్కడ ఉన్నటువంటి గుర్రపు డెక్కను తొలగించకపోతే చెరువు బయట రోడ్డు పైన బైఠాయించి 1000 మంది వాకర్స్ తో ధర్నా చేయడం జరుగుతుంద. అధికారుల మొద్దు నిద్రతోనా లేక ప్రభుత్వ వైఫల్యంతోనో సర్వాంగ సుందరంగా ఉన్న చెరువును డంపింగ్ యార్డ్ లాగా తయారు చేశారు. ఈ మీ వైఖరి ఇలానే ఉన్నట్టు ఐతే తరువాత చర్యలు ఇంకా తీవ్ర స్థాయిలో దీన్ని ఉద్యమంలాగ తీసుకెళ్లడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మాజీ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి,నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్ధాల భరత్,వాకర్స్ చుట్టు ప్రక్కల కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్‌ఏ లు కీలకం.

### - సంగారెడ్డిలో ఎస్ఐఆర్ పై బూత్ లెవెల్ ఏజెంట్ ల సమావేశం...
### -కార్యక్రమానికి హాజరైన టి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..
### -కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ..
### టీజీఐఐసి నిర్మలా జగ్గారెడ్డి.. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి...
### -23న ఆందోల్ లో మీనాక్షి నటరాజన్ తో కలిసి ఎస్ఐఆర్ పై మరో సమావేశం ఉంటుందని అన్నారు.




సంగారెడ్డి ప్రతినిధి జూన్ 16 (ప్రజా కలం):

ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్‌ఏ లు కీలకం అని అన్నారు. మంగళవారం నాడు సంగారెడ్డి రెడ్లాన్ హోటల్ లో జరిగిన సమావేశంలో టీపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనదేశం యావత్తు ప్రపంచంలో ప్రజాస్వామ్యం కలిగిన దేశం అని గుర్తు చేశారు. 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రం కేంద్ర వాళ్ళకి ఓటు పడవు అన్న ఓట్లను తొలగిస్తుందని ఆరోపించారు. చీఫ్ ఎలక్షన్ కమిషన్ బిజెపికి తొత్తుగా మారిందన్నారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందన్నారు. బెంగాల్ లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని గుర్తు చేశారు. ఎస్ఐఆర్ లో దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి, నా ఓటు గల్లంతు అయిన ఆశ్చర్యం లేదన్నారు. మా ఓట్లు క్షేమంగా ఉండాలంటే బిఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. తెలంగాణ ఎందుకు ఇవ్వాలో సోనియాగాంధీ కి చెప్పి ఒప్పించిన నాయకుడు దామోదర రాజనర్సింహ ఈ దేశంలో అతికొద్ది నిజాయితీ పనుల్లో ఒకరు మీనాక్షి నటరాజన్ అకారణంగా ఆమె నామినేషన్ తిరస్కరించారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బిజెపి నేతలు అనుకుంటున్నారని అన్నారు. దేవుళ్ళకు ఎవరు వ్యతిరేకం కాదు..కానీ దేవుడి పేరు చెప్పనిదే బిజేపి వాళ్లకు ఓట్లు పడవని ఎద్దేవా చేశారు. కానీ దేవుళ్ళ పేరుతో ఓట్లు అడిగే వాళ్ళం మేము కాదన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారు. ఈ దేశాన్ని ఎవరు రక్షించరు.. మనమే రక్షించుకోవాలి. పదేళ్లు అధికారంలో ఉన్న 50 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు 80 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. డబుల్ బెడ్ రూం ల పేరుతో మోసం చేస్తే...మేము ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చా మన్నారు. కేసీఆర్ హయాంలో ప్రయివేటు ఆస్పత్రులు బాగుపడ్డాయి.కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగుపడుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని అన్నారు. కమలం పార్టీ ఆడించిన ట్టే..పవన్ ఆడుతున్నారు. మీ సానుభూతి మాకేం అవసరం లేదన్నారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కౌంటర్ సీఎం రేవంత్ అన్ని తప్పులు మాట్లాడుతున్నారని కిషన్ రెడ్డి చెబుతున్నారు. ఈ 12 ఏళ్ళల్లో మీరు ఎం చేశారో చిట్టా ఇవ్వండి ప్రశ్నించారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాలి కేంద్ర ప్రభుత్వం విభజన హామీలని ఇప్పటివరకు నెరవేర్చలేదని అన్నారు. మీరు సబర్మతి కట్టుకోవచ్చు..మేము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వీటికి సమాధానం చెప్పాలన్నారు.ఓ వైపు బిజెపి, మరో వైపు బీఆర్ఎస్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు .



# కమ్మర్‌పల్లి స్కూల్లో గంజాయి,

## మత్తు పదార్థాల నివారణపై అవగాహన సదస్సు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 16:

కమ్మర్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జెడ్ పి హెచ్ ఎస్ ఆవరణలో మంగళవారం 'గంజాయి మరియు మత్తు పదార్థాల నివారణ'పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సి. హెచ్. సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ, నేటి యువత మత్తు పదార్థాలకు, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణతో ఉంటూ తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి చెడు వ్యసనాలు బంగారు భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తాయని హెచ్చరించారు.సమాజంలో మత్తు పదార్థాల రహిత వాతావరణాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు లేదా గంజాయి విక్రయాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ల ఫోరం నూతన మండల అధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్

భూదాన్ పోచంపల్లి జూన్ 16 ( ప్రజా కలం )

పోచంపల్లి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జూలూరు గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్య వచ్చినా పార్టీలకు అతీతంగా పనిచేస్తానని పార్టీలు అనేవి ఎన్నికల సమయంలో మాత్రమే ఉంటాయి, గెలిచిన తర్వాత అందరూ సమానమే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చేకూరుస్తామని అన్నారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు వంకమామిడి గ్రామ సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, పెద్దగూడెం గ్రామ సర్పంచ్ ఫకీర్



లత నర్సిరెడ్డి, ప్రధానకార్యదర్శి దేశిముఖి గ్రామ సర్పెంచ్ దుర్గం జంగయ్య యాదవ్ , కార్యదర్శి దోతిగూడెం గ్రామ సర్పెంచ్ యాట జంగయ్య ,కోశాధికారి శివారెడ్డి గూడం సర్పెంచ్ బొక్క మల్లా రెడ్డి, సహాయ కార్యదర్శి దంతూర్ గ్రామ సర్పెంచ్ గోరుకంటి సువర్ణ రవీందర్ ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, డీసీసీ ఉపధ్యక్షులు కళ్ళేం రాఘవ రెడ్డి, ఉపసర్పంచులు బందారపు లక్ష్మణ్ గౌడ్, పెరుమాండ్ల దానయ్య, చిలుకల సంతోష్ యాదవ్,నాయకులు ఇట్ట మోని మహేష్, తోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యాద్రి ఆలయ ఈవోగా వెంకటయ్య

వలిగొండ జూన్ 16 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వాహణ అధికారిగా కొత్తపల్లి వెంకటయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సూపరిండెంట్ గా పనిచేస్తూ ప్రమోషన్ పొంది బదిలీపై మత్స్యాద్రి ఆలయానికి వచ్చారు.ఇక్కడ ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన సల్వాద్రి మోహన్ బాబును అదనపు బాధ్యతల నుండి తొలగించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో కొత్తపల్లి వెంకటయ్య మాట్లాడుతూ, భక్తులకు,తగిన సౌకర్యాలు కల్పిస్తూ..దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బంది వేద ఆశీర్వచనం చేసి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు....



### పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

# నూతన అధ్యక్షులుగా కేమ విష్ణు నియామకం

భూదాన్ పోచంపల్లి జూన్ 16 ( ప్రజా కలం ) భూదాన్ పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండల మాజీ అధ్యక్షులు దోర్నాల గణేష్ ఆధ్వర్యంలో అధ్యక్షతన స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోస్ గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి. అనంతరం జిల్లా అంతా ఒకే ధర ధరల పట్టిక ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. మారుతున్న ఏ.ఐ ఫోటోగ్రాఫర్ జీవనోపాధిపై



ఎంతో దెబ్బ కొడుతున్నాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందించుకున్న రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా పెరిక ఫోటోగ్రాఫర్లకు ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. రామన్నపేటలో ఇటీవల ప్రమాదంలో మరణించిన ఫోటోగ్రాఫర్ నకిరికంటి మహేష్ కు కమిటీ త్వరలోనే నాలుగు లక్షల పదివేల రూపాయలు కుటుంబ భరోసా పేరిట అందించనుందని ఆయన పేర్కొన్నారు.నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడు కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షులు చెక్క మల్లేష్, ప్రధాన కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి సకినాల సిద్దేశ్వర, సహాయ కార్యదర్శి దొడ్డమోని వంశీధర్, కార్యవర్గ సభ్యులుగా ఎర్వ విగ్నేశ్వర్, వంగూరి నరేష్, తవటం ఉమాకాంత్, పొట్టపర్తిని కృష్ణ, పెద్దిరెడ్డి వెంకటేష్, బేతి నిఖిల్ ఎన్నుకున్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరి రెడ్డి, కోశాధికారి తూనిక దశరథ, ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా గౌరవ సదరుదారులు వల్లంశెట్టి సతీష్, జిల్లా సలహాదారులు రచ్చ వెంకటేష్, సహాయ కార్యదర్శి చింతల రామకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, మాజీ అధ్యక్షులు గుద్దేటి పాండు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో సీఎం సి ముందుంటుంది: కమిషనర్ సృజన

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 'వన్ డే – వన్ వార్డ్' (One day One ward) కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి.సృజన ఐఏఎస్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ వింకేష్ కుమార్ (ఐఎఎస్)తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్–57 పరిధిలోని మహాదేవపురం వార్డు (277)లో పర్యటించారు. ఈసందర్భంగా కైలాష్ హిల్స్ పార్క్‌లో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల (=ఔౌం) ప్రతినిధులతో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో స్థానికులు తమ ప్రాంతాల్లోని పలు ప్రజా సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సి.సి రోడ్లు మరియు బి.టి రోడ్ల



నిర్మాణం, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, పార్కుల ఆధునీకరణ. వీధిదీపాల మరమ్మతులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు. వర్షపు నీటి కాలువల (Storm water drains) నిర్మాణం. భవన నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ (LRS) సమస్యల పరిష్కారం, ఆక్రమణల తొలగింపు. కాలనీల్లో క్రమం తప్పకుండా ఊడ్చడం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ, వర్షాకా లాన్ని పురస్కరించుకుని దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్థానికుల వినతులపై కమిషనర్ సానుకూలంగా స్పందిం చారు. ప్రజలు సమర్పించిన అన్ని అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో గాజుల రామారం సర్కిల్ ఉపకమిషనర్ ఖ.వెంకట్ రాములు, డిప్యూటీ ఈఈ నిఖిల్ రెడ్డి, ACP సుమిత్ర, డిప్యూటీ ఈఈ (Engg) మహ దేవ్ అనురాగ్, ప్రాజెక్టు అధికారి మల్లికార్జున మరియు సంబంధిత అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## – ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు చీమకుట్టినట్టూ లేదు: మాజీ ప్రతినిధులు, నాయకుల ఆగ్రహం...



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన తాగునీటి సమస్యలపై స్థానిక బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ లోని పలు డివిజన్లలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో పలు డివిజన్లలో నిర్వహించిన నాయకుల సమావేశాల్లో త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈసందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.....

వేసవి కాలం ముగిసినా, ఇప్పటికీ అనేక కాలనీలు, గ్రామాలు, తండాలు, బస్తీలలో ప్రజలు తాగునీటి కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాగునీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నాణ్యమైన త్రాగునీరు అందించినప్పటికీ, ప్రస్తుతం నిర్వహణ లోపాలు, నిర్లక్ష్యం సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల నీటి సరఫరా తీవ్రంగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ అసలు స్వరూపాన్ని ప్రజలు ఇప్పటికే గుర్తించారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చేతులెత్తేసిన ఈ ప్రభుత్వం పట్ల రోజురోజుకూ అసంతృప్తి పెరుగుతోందని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

గత కొద్దిరోజుల క్రితం ఒక స్వతంత్ర సంస్థ నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మూడవ స్థానం మాత్రమే కట్టబెట్టారని తెలిపారు. ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమై, కేవలం ప్రచారాలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారని విమర్శించారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో వారాల తరబడి తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అవసరానికి చాలా తక్కువగా ఉంది.

ట్యాంకర్ల కోసం ప్రజలు రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. కాలనీల వారీగా నీటి సరఫరాకు ఎలాంటి సమర్థవంతమైన ప్రణాళిక కనిపించడం లేదు. పైపులైన్ల మరమ్మతులు, లీకేజీల నివారణ పనులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి.

సంబంధిత శాఖల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదు.

ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ కూడా పూర్తిగా క్షీణించిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కాలనీల్లో చెత్త సకాలంలో తొలగించకపోవడం, డ్రైనేజీల శుభ్రత లేకపోవడం, దోమల వ్యాప్తి పెరగడం, పారిశుద్ధ్య కార్మికుల

కొరత వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

మరికొద్ది రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వర్షపు నీటి నిల్వలు, డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణ, మురుగు నీటి ప్రవాహం, లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వల నివారణ వంటి అంశాలపై సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల ప్రజలు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులోనే ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ప్రచారాలకే పరిమితమవుతున్న పాలకుల వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

అన్ని ప్రాంతాలకు నిరంతర తాగునీటి సరఫరా అందించాలి.

అవసరమైన సంఖ్యలో అదనపు ట్యాంకర్లను ఏర్పాటు చేయాలి. ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలి. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, కౌన్సిలర్లు శంకర్ నాయక్, నాగరాజు, ఆనంద్, జక్కుల శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, పరుశ శ్రీనివాస్ యాదవ్, అడ్వకేట్ కమలాకర్, అంజన్ గౌడ్, తెలంగాణ సాయి, కిషోర్ చారి, సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా కలం వార్తకు స్పందించిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్

**- హనుమాన్ దేవాలయం దగ్గర ఉన్న నాలా ను మళ్ళీ నిర్మించాలని**
**- మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం అందించిన**
**- మహేశ్వరం గ్రామ సర్పంచి మునగపాటి నవీన్**



మహేశ్వరం, జూన్ 16,(ప్రజా కలం)

గడికోట దగ్గర ఉన్న రెండు నాళాలు మాయం చేశారనే ప్రజా కలం వార్తకు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ స్పందించి ఆ నాలాలను మళ్లీ పునరుద్ధించాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఏందిరా రెడ్డికి వినతి పత్రం అందజేశారు.మహేశ్వరం నుండి తుమ్మలూర్ వెళ్ళే రహదారి కల్వర్ట్ చిన్నగా ఉండడంతో భారీ వర్షాల కారణంగా నీరు లోతట్టు ప్రాంతాలలోని గృహాలలోనికి రావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని మహేశ్వరం నుండి హైదారాబాద్ రహదారికి ఉన్న కల్వర్ట్ ను తొలగించి బీటి రోడ్డు నిర్మాణం చేయడంతో వర్షాల కారణంగా వచ్చిన వరద నీరు వెళుటకు సరియైన సౌకర్యం లేనందున వర్షపు నీరు మొత్తం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం గర్భ గుడిలోకి రావడంతో భక్తులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అట్టి ప్రదేశాలలో కల్వర్ట్ ల నిర్మాణం చేయుటకు నిధుల మంజూరుకు సంభందిత అధికారులకు సూచలను చేయవలసిందిగా కోరుతూ గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యురాలు మాజీ విధ్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,దృష్టికి తీసుకెళ్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం స్థానిక శాసన సభ్యురాలైన సబితా ఇంద్రారెడ్డి, స్పందించి పైన పేర్కొన్న ప్రదేశాలలో కల్వర్ట్ ల నిర్మాణం చేపట్టాలని సంభందిత అధికారులకు ఆదేశములు ఇవ్వడమైనది. ఇట్టి కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ,సర్పంచ్ , నాయకులు కర్రోల్ల చంద్రయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మెన్ ఎంఏ సమీర్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ పోల్కం బాలయ్య, కటికల పరమేష్, కటికల శంకర్, కటికల మహేందర్, పాల్గొన్నారు.



ప్రజా కలం
RNI NO.TELTEL/2010/33275
PRAJA KALAM Telugu Daily
09 Jun 2026 - Page 10

కడికోట హనుమాన్ దేవాలయం దగ్గర ఉన్న రెండు నాళాలు మాయం

-భారీ వర్షం పడినప్పుడు ఎక్కడ పోలేక శివగంగా ఆలయంను ముంచేస్తున్న వర్షపునీరు
-భారీ వర్షం పడినప్పుడు చెరువుల తలపుస్తున్న ప్రధాన రహదారి
-మాయమైన రెండు నాళాలను పునరుద్ధించాలని కోరుతున్న స్థానిక ప్రజలు
-వర్షం పడినప్పుడు భారీ వరద కారణంగా ఎదురుగా హనుమాన్ దేవాలయం ఇటు శివగంగ అటు మసీదు లకు ఇబ్బందులు
- వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు దృష్టి సాదించాలి
-మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్

మహేశ్వరం, జూన్ 08, (ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గడికోట దగ్గర గతంలో రెండు నాళాలు ఉండేవి అవి మాయం చేయడం చేయడంతో భారీ వర్షం పడినప్పుడు మహేశ్వరం ప్రధాన రహదారి ఎదురుగా ఉన్న హనుమాన్ దేవాలయం ఇటు శివగంగ ఆలయం మసీదు లలోకి వర్షం నీరు ముంచేత్తుందని మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు బంగారిగళ్ళ లాజర్ అన్నారు. సందర్భంగా లాజర్ మాట్లాడుతూ ఆలయాలు మునిగిపోవడంతో పాటు ప్రధాన రహదారి మునగడంతో వానదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి అయినా ఎవరు పట్టించుకోవడంలేదని బంగారు లాజరు ఆందోళన వ్యక్తం చేశారు.భారీ వర్షం పడినప్పుడు వాహనదారులకు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని అయినా ఎవరు పట్టించుకోకపోవడం ఆయన అన్నారు. అసలు అక్కడ నాళాలు ఎవరు మాయం చేశారు ఎందుకు మాయం చేశారు వాటిపై గ్రామపంచాయతీ అధికారులు వెంటనే దర్యాప్తు చేసి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షం పడినప్పుడల్లా చెరువులా తలపిస్తున్న ప్రజలకు వాన దారులకు ఇబ్బందులు కలుగుతున్న ఎందుకు పట్టించుకోవడంలేదని లాజర్ ప్రశ్నించారు. వాహనదారులకు దేవాలయాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని లాజర్ కోరారు.



# బేగంపేట్‌లో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన సదస్సు

కంటోన్మెంట్, జూన్ 16:ప్రజా కలం ప్రతినిధి

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రకాశ్ నగర్ శాంసంగ్ డివిజనల్ కార్యాలయంలో 'అరైవ్ అలైవ్' రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా బేగంపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జానకి రాములు హాజరయ్యారు.వాహన దారులు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడటం వంటి ప్రాణాంతక అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, లేన్ క్రమశిక్షణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాంసంగ్ డివిజన్ మేనేజర్ రామకృష్ణ, టాటా మోటార్స్ మేనేజర్ ఎం.డి.సాదిక్, సంస్థల సిబ్బంది పాల్గొన్నారు. తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో సిబ్బంది అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

# కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు

## ఎవరి దారిలో వారు దూకుడు,కలిసి పని చేయని వైనం

## నేతలకు సహకరించని బోర్డు మాజీ సభ్యులు



కంటోన్మెంట్: జూన్ 16: ప్రజా కలం ప్రతినిధి

కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ లో అంతర్గత విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతల మధ్య దూరం పెరుగుతుండటంతో క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ అయోమయంలో పడింది. ఎవరి దారి వారిదే అన్నట్లుగా నేతలు వ్యవహరిస్తుండటంతో సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇటీవల బోయినపల్లి భూమి వివాదం వ్యవహారంలోనూ స్థానిక నేతలు కలిసికట్టుగా పోరాడటంలో విఫలమయ్యారనే చర్చ జోరుగా సాగుతోంది. సంయుక్తంగా స్పందించాల్సిన అంశాల్లో సైతం నేతలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరించడంపై పార్టీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు..

**రెండు నెలల పదవితో ఓ నేత ఆధిపత్యం**

కేవలం రెండు నెలల కోసం పదవి బాధ్యతలు చేపట్టిన ఒక నేత నియోజకవర్గంలో తీవ్ర ఆధిపత్యం చలాయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇతర సీనియర్లను,స్థానిక నాయకులను కలుపుకుపోవడంలో సదరు నేత విఫలమయ్యారని, కేవలం తన వర్గానికే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ క్యాడర్‌లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే పార్టీ సోషల్ మీడియా విభాగంలో క్రిశాంక్ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఆయన చేస్తున్న కార్యక్రమాల్లో ఎక్కడా మాజీ మంత్రులు,ఎమ్మెల్యేల పేర్లను ప్రస్తావించకపోవడం అంతర్గత విభేదాలకు అద్దం పడుతోంది. దీనికి ప్రతిగా మరో నేత గజ్జెల నగేష్ సైతం తలసాని శ్రీనివాస్ యాదవ్, మాధవరం కృష్ణారావు వంటి పొరుగు నియోజకవర్గాల పెద్ద నేతల పేర్లను వాడుకుంటూ కంటోన్మెంట్‌లో తన రాజకీయ పట్టును నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఈ ఇద్దరు నేతల గ్రూపు రాజకీయాలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. ఎవరికీ అందుబాటులో లేకుండా తటస్థంగా ఉండిపోవడంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. నేతల మధ్య పెరిగిన ఈ అగాధం రానున్న రోజుల్లో పార్టీకి నష్టం చేకూరుస్తుందని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



# ప్రభుత్వం విద్య,విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యత

**బొల్లారం బడిలో బ్రేక్‌ఫాస్ట్, పిల్లలతో కలిసి టిఫిన్ చేసిన ఎమ్మెల్యే**

కంటోన్మెంట్ :జూన్ 16:ప్రజా కలం ప్రతినిధి

వేసవి సెలవుల తర్వాత పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా, బొల్లారం సదర్ బజార్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రేక్‌ఫాస్ట్, మిల్క్ పథకాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్వయంగా అల్పాహారం, పాలు పంపిణీ చేసి, వారితో కలిసి కూర్చుని టిఫిన్ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం విద్య, విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.పేద విద్యార్థులు పోషకాహార లోపంతో బాధపడకూడదనే లక్ష్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ అద్భుత పథకాన్ని తీసుకువచ్చారని, ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు.బడి మొదటి రోజే వేడివేడి అల్పాహారం, పాలు అందడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రామలింగారెడ్డి, విక్రమాదిత్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్ పి నగర్ లో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయండి

మల్కాజిగిరి,జూన్16 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎస్ పి నగర్ లో చేపడుతున్న సెల్ టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని ఎస్ పి నగర్ బస్తీవాసులు కాంగ్రెస్ నాయకులు మంగళవారం మల్కాజిగిరి జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ లను కలసి వినతి పత్రం అందజేసి కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల ఆరోగ్యానికి చిన్న పిల్లలకు వృద్ధులకు హానికరిగించే సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు తీసుకొని ఉంటే అనుమతులను రద్దు చేయాలని కోరినట్లు చెప్పారు.ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జిడి సంపత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్ జిత్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌసిద్దీన్,రవీందర్ రెడ్డి,జి ఎన్ వి సతీష్ కుమార్, దాస్,ఆసిన్,శారద,గణేష్, పార్థసారథి,రవీందర్, అమర్ స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# గజ్జల దయానంద్ మాదిగ మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరనిలోటు

హైదరాబాద్,జూన్ 16 (ప్రజా కలం ప్రతినిధి)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మొదటి తరం మాదిగ ఎంప్లాయిస్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు గజ్జల దయానంద్ మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటు అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కళామండలి జాతీయ అధ్యక్షులు ఎన్ వై అశోక్ అన్నారు.ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ లో ఎమ్మార్పీఎస్,ఎం ఈ ఎఫ్ నాయకులు దయానంద్ మాదిగ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించారు.ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ పార్టీ నాయకులు వారికి నివాళులు అర్పించారు.అనంతరం బన్సీ లాల్ పేట స్మశాన వాటికలో జరిగిన అంతక్రియల్లో పాల్గొని వారికి అంతిమ వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సత్యనారాయణ మాదిగ, కేశపాగ రామచందర్ మాదిగ,ఎడవల్లి యాదయ్య మాదిగ,గండి కృష్ణ మాదిగ,మదిలేటి మాదిగ,బి ఎస్ రాజు మాదిగ,చిలుక ఎల్లయ్య మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు టివి నరసింహారావు మాదిగ, డప్పు మల్లికార్జున్ మాదిగ,ముని రాతి అరుణ్ మాదిగ,తాండ్ర మురళీ మాదిగ, నరసింహస్వామి మాదిగ, పూజలోల రవి మాదిగ, మూలుగు శివ మాదిగ, రోషన్ వినయ్ రావు మాదిగ,అమ్మ గూడెం దశరథ మాదిగ,ముచ్చినపల్లి రాములు మాదిగ, జెర్రీపోతుల వాసు మాదిగ, దేశీ పాండే నాగరాజు మాదిగ,తోట్ల గోపి మాదిగ, గజ్జల వినయ్ మాదిగ,బర్ల రమేష్ మాదిగ మీ,శివప్రసాద్ మాదిగ లతోపాటు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com